



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## గుంటూరు పల్నాడు

సోమవారం 13 అక్టోబర్ 2025 - పేజీలు 8



# టపాకాసుల దందా..!

దీపావళి సమీపిస్తున్న వేళ.. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఫైర్ క్రాకర్స్ దందా జోరుగా నడుస్తోంది.. పర్మిషన్లు లేకుండానే వివిధ రకాల టపాసులను గోదాముల్లో నింపేశారు.. హెూల్ సేల్, రిటైల్ ధరలకు విచ్చలవిడిగా అమ్మేస్తున్నారు.. ఈ పండుగ ఫైర్, కమర్షియల్ ట్యాక్స్, మున్సిపల్, రెవిన్యూ, విద్యుత్, పోలీసు శాఖలో పని చేసే కొందరు అధికారులకు కాసులు కురిపిస్తోంది.. టపాకుల విక్రయానికి ఆయా శాఖల నుంచి అనుమతి పొందాల్సి ఉంటుంది.. కొందరు బాణాసంచా విక్రయానికి శాశ్వత అనుమతి పొందుతారు.. మరికొందరు ఏడాదికి, ఇంకొందరు తాత్కాలికంగా అనుమతి తీసుకుంటారు.. ఇక్కడే అధికారులు చేతివాటం ప్రదర్శిస్తున్నారని, వీటిలో కమర్షియల్ టాక్స్ వాటానే ఎక్కువగా ఉంటుందని ఆరోపణలున్నాయి.. తమిళనాడులోని శివకాశి నుంచి దొడ్డిదారున తెచ్చుకున్న సరుకును రాజమార్గంలో విక్రయించేందుకు అనధికారికంగా అనుమతి ఇచ్చేస్తూ అందిన కాడికి దండుకుంటున్నారు.. జీఎస్టీ చట్టం అమల్లో ఉన్న 'జీరో' బిజినెస్ కు దారులెన్నో ఉన్నాయని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు..

**గుంటూరు, పల్నాడు జిల్లాల నేటి దినపత్రిక సూర్య బ్యూరో**




- దీపావళి కోసం భారీగా అక్రమ ఫైర్ క్రాకర్స్ డంప్‌లు
- ఉమ్మడి గుంటూరు జిల్లాలో పర్మిషన్లు లేకుండా ఇండ్ల మధ్య నిల్వ
- టపాసుల దందాకు కేరాఫ్‌గా చిలకలూరిపేట
- వందల రూ.కోట్ల వ్యాపారంలో 'జీరో' దందానే అధికం
- వివిధ శాఖల అధికారులకు పేలుతున్న మాముళ్లు..!
- అధికారుల పిల్లలకు ఉచిత టపాసులతో వ్యాపారుల వల..
- ప్రభుత్వ ఖజానాకు రూ.కోట్లలో గండి

ఉమ్మడి గుంటూరు జిల్లాలో టపాసుల వ్యాపారం యేటా మూడు బాంబులు.. ఆరు చిచ్చు బుడ్లుగా విరాజిల్లుతోంది. ఇంకో వారం రోజుల్లోనే దీపావళి పండుగ ఉండటంతో అక్రమ దందా నడిపిస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి ఫైర్ క్రాకర్స్ తెప్పించి, గుట్టుగా హెూల్ సేల్, రిటైల్ ధరలకు అమ్మేస్తున్నారు. మరికొందరైతే ఇండ్లలో కనీసం ఫైర్ సేఫ్టీ నిబంధనలు కూడా పాటించకుండానే జనం మధ్య బాంబులు డంప్ చేసి ఆఫర్లు ఇస్తూ బిజినెస్ నడిపిస్తున్నారు. ఈ పండుగ ఇటు వ్యాపారులతో పాటు వివిధ శాఖల అధికారులకు సిరుల వర్షం కురిపిస్తోంది.

**టపాసుల దందాకు కేరాఫ్ గా చిలకలూరిపేట.. జీరోలో కూడా నెంబర్ వన్**

పల్నాడు జిల్లాలోని చిలకలూరిపేట గత కొన్నేళ్లుగా టపాసుల వ్యాపారానికి కేంద్ర బిందువుగా మారింది. ఇక్కడ ఓ వ్యాపారి రూ.కోట్లకు పడగలెత్తాడు. చిలకలూరిపేటతో పాటు ఆంధ్రప్రదేశ్ లోని కొన్ని జిల్లాలకు పేట నుండే సరుకును ఈ వ్యాపారే సరఫరా చేస్తున్నాడు. ఇటీవల ఇతని వ్యాపార సామ్రాజ్యం తెలంగాణ రాష్ట్రం కు కూడా విస్తరించింది. ఏటా దాదాపుగా 50 రూ.కోట్ల నుంచి 60 రూ.కోట్లు వ్యాపారం ఇతనొక్కడే సాగిస్తుండటం గమనార్హం. వివిధ శాఖల జిల్లా అధికారులు, స్థానిక

మిగతా 3వ పేజీలో






## దావుపల్లి తండాలో...

# మెలియాయిడోసిస్ కలకలం

- చర్యలు చేపట్టిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు.
- కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామంలో మెడికల్ క్యాంపులు నిర్వహణ
- శుభ్రత పాటించాలని సూచించిన వైద్య అధికారులు
- మెలియాయిడోసిస్ వ్యాధి అంటువ్యాధి కాదంటున్న అధికారులు

**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** మాచర్ల నియోజకవర్గంలోని వెల్దుర్తి మండలం దావుపల్లి తండాలో మెలియాయిడోసిస్ వ్యాధి కలకలం రేపుతోంది. గ్రామానికి చెందిన దామావత్ హర్యానాయక్ గత పది రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతూ మంగళగిరి ఎన్.ఆర్.ఐ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. వైద్యులు చేసిన రక్తపరీక్షల్లో ఆయనకు మెలియాయిడోసిస్ వ్యాధి నిర్ధారణ కావడంతో ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. హర్యానాయక్ కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, ఆయన గత నెల రోజులుగా జ్వరంతో బాధపడుతున్నారన్నారు. అదేవిధంగా కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నట్లుగా తెలిపారు. మొదట ఎర్రగొండపాలెంలోని రవీంద్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో చికిత్స

మిగతా 3వ పేజీలో




# వాడరేవులో విషాదం

## అమరావతి విట్ కళాశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు గల్లంతు - ముగ్గురు మృతి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

చీరాల మండలం వాడరేవులో విషాదం చోటు చేసుకుంది. ఐదుగురు విద్యార్థులు సముద్ర స్నానం కోసం వాడరేవు బీచ్‌కు వెళ్లి గల్లంతయ్యారు. నీటిలో మునిగి సముద్రంలోకి కొట్టుకుపోయారు. కొద్ది సేపటికి ముగ్గురు విద్యార్థుల మృతదేహాలు ఒడ్డుకు కొట్టుకొచ్చాయి. మరో ఇద్దరు విద్యార్థుల కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. సెలవు రోజులు కావడంతో బీచ్‌లో సరదాగా గడిపేందుకు అమరావతిలోని విట్ యూనివర్సిటికీ చెందిన కొందరు విద్యార్థులు వాడరేవు బీచ్‌కు వెళ్లారు. వారిలో సాకేత్, మణిదీప్, సాత్విక్, సోమేష్, గౌతమ్ అలల తాకిడికి సముద్రంలోకి కొట్టుకుపోయారు. దీంతో ఆ ప్రాంతానికి చెందిన మత్స్యకారులు, గజ ఈతగాళ్లు వారిని కాపాడేందుకు ప్రయత్నించారు. అయినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. గల్లంతైన కాసేపటికి సాకేత్, మణిదీప్, సాత్విక్‌ల మృతదేహాలు ఒడ్డుకు కొట్టుకొచ్చాయి. సోమేష్, గౌతమ్‌ల ఆచూకీ ఇప్పటివరకు లభ్యం కాలేదు. దీంతో ఈ ఇద్దరి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

# విత్తన శుద్ధిపై అవగాహన



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :**
గుంటూరు రూరల్ మండలం జొన్నలగడ్డ గ్రామంలో ఆదివారం వివిధ పంటలలో విత్తన శుద్ధి పై అవగాహన కార్యక్రమం జరిగింది. గ్రామానికి చెందిన అభ్యుదయ రైతు వంగా నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాల, బాపట్ల రావెప్ విద్యార్థులు నిర్వహించినారు. గ్రామ రైతులకు విత్తన శుద్ధి చేయు విధానం చూపించారు. విత్తన శుద్ధి ఆవశ్యకతను వివరించారు. విత్తన శుద్ధి వలన లేత మొక్క దశలో వచ్చే చీడపీడలను నివారించుకొవచ్చు అని రైతులకు తెలియపరచినారు. కార్యక్రమంలో ఆచార్య యన్ జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం, వ్యవసాయ కళాశాల, బాపట్ల రావెప్ విద్యార్థులు మరియు రైతులు ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# హెచ్చరిక బోర్డులు పెట్టాలి స్థానికులు



**నకరికల్లు మేజర్ న్యూస్ :**
మండల కేంద్రమైన నకరికల్లు శివారు లో శ్రీరాంపురం వద్ద బెల్లంకొండ మేజర్ కాలువ నందు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న సందర్భంగా హెచ్చరిక బోర్డులు లేకపోవడం వలన అవగాహన లేకపోవడంతో అక్కడ ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు అంటున్నారు ఇప్పటివరకు అక్కడ స్థానాల కోసం వచ్చే వాహనదారులు చాలామంది చనిపోవడం జరిగిందని అదేవిధంగా ఈ మధ్యకాలంలో కొండపైన రంగురాళ్ల కోసం దూర ప్రాంతాల నుండి ఎంతోమంది వస్తున్నారు. అలాంటి వారికి కూడా అవగాహన లేకపోవడం వలన మంచినీళ్ల కోసం లోపలికి వెళ్తున్నారు అక్కడ ప్రమాదాలు జరిగే అవకాశాలు చాలా ఉన్నాయి సంబంధిత అధికారు లు అక్కడ హెచ్చరిక బోర్డులు పెట్టాలని స్థానికులు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు నేపాల్ యువకులు మృతి



**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారు జామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నేపాల్ కు చెందిన ఇద్దరు యువకులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. పట్టణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు... గుంటూరు జిల్లా పెదకాకాని సమీపంలో వున్న ఓ బార్ లో సంవత్సరం నుండి నేపాల్ కు చెందిన మనోజ్ బిస్తా (26), రాకేష్ (34) పనిచేస్తున్నారు. భ్రమరాంబపురం కాలనీ లో ఓ రూమ్ తీసుకుని ఇద్దరూ అద్దెకు ఉంటూ ప్రతిరోజూ విధులకు వెళుతున్నారు. ఈ క్రమంలో శనివారం అర్ధరాత్రి 12 గంటలకు వారి విధులను ముగించుకుని యజమాని దగ్గర నుండి స్కూటీ తీసుకుని వెళ్లారు. తిరిగి వెళ్లే క్రమంలో ఆదివారం తెల్లవారుజామున 4.30 సమయంలో జాతీయ రహదారిపై విజయవాడ వైపు వెళుతున్నారు. మార్గ మధ్యలో మంగళగిరి వద్ద వెనుక నుండి ఓ గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో ఇద్దరు యువకులు రోడ్డుమధ్యలో పడిపోయారు. అయితే అదే సమయంలో వెనుక నుండి ఓ బస్సు వారిపై నుండి వెళ్లడంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. సమీపంలో వున్న ఓ వ్యక్తి చూసి పట్టణ పోలీసులకు సమాచారం అందించాడు. ఘటనా స్థలానికి చేరుకున్న మంగళగిరి పట్టణ ఎస్ఐ రవీంద్రనాయక్ మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుల్లో మనోజ్ బిస్తా (26) అనే యువకుడికి తల్లితండ్రులు లేరని, 10 సంవత్సరాల నుండి గుంటూరు నగరంలోవివిధ బార్లలో పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడని ప్రాథమిక విచారణలో తేలినట్లు పోలీసులు తెలిపారు. నేపాల్ లోని సౌరన ప్రస్తకీర్ ప్రాంతానికి చెందిన ఇద్దరు యువకుల్లో రాకేష్ (34)కు తండ్రి లేడని, అమ్మ, చెల్లి మాత్రమే ఉన్నారని పోలీసులు తెలిపారు. ఇతను గత సంవత్సర కాలం నుండి బార్లో పనిచేస్తున్నాడని ఇద్దరూ రూమ్ లో అద్దెకు ఉంటూ పెదకాకాని గోల్డెన్ బార్ లో పనిచేస్తున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

# ఆంధ్రలో సినీ మోసగాళ్ళ ముఠాలు !



**– ఆడిషన్ల పేరుతో నయా దోపిడీ**
**– సినిమా మోజుతో యువత మోసపోవద్దు**
**– 'మా–ఏపి' దిలీప్ రాజా**

**తెనాలి, మేజర్ న్యూస్ :**
సినిమాల్లో వేషాలిస్తామంటూ ఆంధ్రప్రదేశ్ లో యువతను ఆర్థికంగా, శారీరకంగా మోసాలు చేస్తున్న ముఠాలపట్ల యువతీయువకులు అప్రమత్తంగా ఉండాలని మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ 24 విభాగాల యూనియన్ వ్యవస్థాపకులు సినీదర్శకుడు దిలీప్ రాజా హెచ్చరించారు. గుంటూరు జిల్లా తెనాలిలోని మా–ఏపీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆడిషన్ల పేరుతో సామాజిక మాధ్యమాలద్వార యువతను ఆకర్షిస్తూ మోసగిస్తున్న ముఠాలు ఆంధ్రాలో ఒంగోలు, విశాఖ, తిరుపతి, మంగళగిరి, విజయవాడ పట్టణాల్లో ఇప్పటికే ఆడిషన్లు పెట్టి యువతను మోసాలకు గురిచేశారన్నారు. వాస్తవంగా సినిమాలు తీసే కంపనీలు వారి ప్రొడక్షన్ మేనేజర్ ద్వార స్క్రిప్ట్ లోని పాత్రలకు సరిపడా ఆర్టిస్టులను ఎంపిక చేసుకుంటారని ఆయన తెలిపారు. తెనాలి డివిజన్ పరిధిలో కూడా ఇలాంటి మోసాలకు గురైన బాధితులు 'మా ఏపి' కార్యాలయంకు తల్లి తండ్రులతో వచ్చి కన్నీటి పర్యంతం అయ్యారని దిలీప్ రాజా చెప్పారు. అలాంటి యువత వెంటనే అక్కడ పోలీసువారికి ఫిర్యాదులు చేస్తే న్యాయం జరుగుతుందని దిలీప్ రాజా అభిప్రాయం వ్యక్తం చేశారు. "నలుగురు హీరోల్లో నువ్వొకడివి, సాంగ్స్ ఉన్నాయి, అదిరిపోయే స్టెప్స్ ఉన్నాయి ఇక ఫైట్లన్నీ నెక్ట్ లెవెల్లో ఉంటాయని" మోసగాళ్ళు చెపుతున్న మాయమాటలు నమ్మి రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షల వరకు తీసుకుని అక్కడనుండి మరో పట్టణంకు జంప్ అవ్వడం మోసగాళ్ల దినచర్యగా మారిందని ఆయన పేర్కొన్నారు. ఇలా ఆడిషన్లు పెట్టేవారి గురించి ముందస్తు సమాచారం పోలీసు వారికి అందిస్తే కొంతమేరకు మోసపోకుండా ఉండే అవకాశాలున్నాయని ఆయన తెలిపారు. ఈ అంశంపై రాష్ట్ర హోం మంత్రితో చర్చిస్తున్నట్లు దిలీప్ రాజా వివరించారు.

# ఆంధ్ర ప్యారిస్ బ్రాహ్మణ వివాహ సమాచార కేంద్రం సేవలు సాగనీయం : రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు కామేశ్వర ప్రసాద్



**తెనాలి, మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్యారిస్ తెనాలి వారి నిర్వహిస్తున్న బ్రాహ్మణ ఉచిత వివాహ సమాచార కేంద్రం సేవలు స్లాగనీయమని రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు కామేశ్వర ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక నూకల రామకోటేశ్వరరావు కళ్యాణ కళా వేదికపై ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి బ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక కార్యక్రమం సంఘ అధ్యక్షులు దక్షిణామూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కామేశ్వర ప్రసాద్ వివాహ వేదిక సమాచార పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాఖ భేదాన్ని చూడకుండా వివాహాలు జరుపుకోవాలని హితవు పలికారు. రాష్ట్రస్థాయిలో 15వ సమాచార వేదికను తెనాలిలో నిర్వహించడం తద్వారా ఐదు రాష్ట్రాలకు సంబంధించిన సమాచారం ఒకే వేదిక వద్దకు రావడం విశేషం అన్నారు. 750 కుటుంబాల వారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా రాష్ట్రాల నుండి కూడా హాజరుకావడం సమాచార కేంద్రం ప్రతినిధుల సేవలకు అద్దం పడుతున్నదన్నారు. సంఘ అధ్యక్షులు దక్షిణామూర్తి మాట్లాడుతూ వైష్ణవి కేటరర్స్ హైదరాబాద్ వారు బ్రాహ్మణ పరిషత్తు, వివిధ బ్రాహ్మణ సంఘాలు అర్చక సంఘాల వారు సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదన్నారు. గౌరవ అధ్యక్షులు ప్రకాష్ రావు మాట్లాడుతూ తెనాలిలో ప్రతి ఆదివారం ఉచిత సమాచార సేవలను అందిస్తున్నామన్నారు. కోశాధికారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సంఘాన్ని ఏర్పాటు చేసిన సూర్యప్రకాశరావు సుబ్బారావు సత్యబాబు రామ్మోహన్ రావు ఆశయానికి అనుగుణంగా సేవలు అందిస్తున్నామన్నారు. ప్రధాన కార్యదర్శి సత్యకుమార్ మాట్లాడుతూ గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా వివిధ ప్రాంతాలకు చెందిన 750 కుటుంబాల వారు పరిచయ వేదికలో పాల్గొని వారికి సంబంధించిన యువతి యువకుల వివాహానికి సంబంధించి అనుబంధాలను కలబోసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో వివిధ విభాగాల ద్వారా బ్రాహ్మణులకు బ్రాహ్మణ సంఘాలకు సేవలు అందిస్తున్న ప్రముఖులను సత్కరించారు. ఏపీపీఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేదం హరిప్రసాద్ నెల్లూరు హైదరాబాదు ప్రాంతాల ప్రతినిధులు ఉమాదేవి జయలక్ష్మి విశ్వనాథం మనవరాము కందాల సత్యనారాయణ సంఘం ఉపాధ్యక్షులు ఆమంచి రాంబాబు బిఎల్ సత్యనారాయణమూర్తి పూర్ణ భాస్కర్ శ్రీనివాస్ కోదండ రామమూర్తి బ్రాహ్మణ పరిషత్ కార్యదర్శి సాయి ఉపాధ్యక్షులు శ్రీనివాస్ వైఖానస సేవా సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ మూర్తి వివర్ధిని సభ ఉపాధ్యక్షులు వేణుగోపాల్, సంయుక్త కార్యదర్శి వేణుధర్, వివిధ బ్రాహ్మణ శాఖల అర్చక శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాత్రి వేళల్లో తిరిగే వారిపై ప్రత్యేక డ్రైవ్

**– 106 మందిపై కేసులు నమోదు చేసిన గుంటూరు పోలీసులు**





**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణను బలోపేతం చేయాలనే లక్ష్యంతో జిల్లా పోలీసు విభాగం రాత్రి వేళల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం రాత్రి మొత్తం జిల్లాలో విస్తృతంగా ఈ చర్య చేపట్టారు. ఈ సందర్భంగా రాత్రి సమయాల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ, రోడ్లపై అనవసరంగా తిరుగుతూ ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై పోలీసులు చర్యలు కున్నట్లు తెలిపారు. మొత్తం 106 మందిని అదుపులోకి తీసుకొని, 104 కేసులను "టౌన్ న్యూసెన్స్ చట్టం" ప్రకారం నమోదు చేశారు. అనంతరం వారందరికీ కౌన్సెలింగ్ నిర్వహించారు. మద్యం సేవించి రాత్రి వేళల్లో రోడ్లపై తిరగడం వలన గొడవలు, అల్లర్లు, దొంగతనాలు వంటి నేరాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ప్రజలు రాత్రి సమయాల్లో అనవసరంగా బయట తిరగరాదు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై 'టౌన్ న్యూసెన్స్ చట్టం' ప్రకారం కేసులు నమోదు చేసి, కఠినంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా రాత్రి గస్తీ విధులను బలోపేతం చేశామని, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సంచరిస్తున్న అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి విచారణలు కొనసాగుతున్నాయని తెలిపారు. రౌడీ షీటర్లు, అనుమానితుల జాబితాలో ఉన్నవారు ఏదైనా సంఘటనల్లో పాల్గొంటే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.










**ఎస్పీ జిందాల్ ప్రజలకు విజ్ఞప్తి..**
మీ ప్రాంతంలో రాత్రి సమయాల్లో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 నంబర్‌కి సమాచారం ఇవ్వండి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.

# మన ఆలోచన విధానమే నిజమైన మార్పు

**సైన్స్ అండ్ టెక్నాలజీ పూర్వ డీన్, రిటైర్డ్ ప్రొఫెసర్ జీ. వెంకటేష్ కుమార్**

**విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో ఘనంగా ముగిసిన వరల్డ్ మెంటల్ హెల్త్ వారోత్సవాలు**






**గుంటూరు, మేజర్ న్యూస్ :** జీవితంలో ప్రతి సారి బయట మార్పు కనిపించకపోయినా, మన ఆలోచన మారితే అదే నిజమైన మార్పు అని, ఆ ఆలోచన విధానమే నిజమైన మార్పు నాందిగా యూనివర్సిటీ ఆఫ్ మైసూర్ ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పూర్వ డీన్, రిటైర్డ్ ప్రొఫెసర్ జీ. వెంకటేష్ కుమార్ తెలిపారు. చేబ్రోలు మండలంలోని వడ్లమూడి విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో సైకాలజీ టీమ్, సోషల్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ విభాగం, డీన్ స్టూడెంట్ అఫైర్స్ కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు నిర్వహించిన "వరల్డ్ మెంటల్ హెల్త్ డే %-% 2025" వారోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమాన్ని "హీలింగ్ మైండ్స్" అనే థీమ్‌తో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ ప్రొఫెసర్ జి.వెంకటేష్ కుమార్ మాట్లాడుతూ, "మార్పు లేని మార్పును గుర్తించగల దృష్టి కలిగి ఉండాలి. ప్రతి వ్యక్తి తన విజయానికి తానే అనుమతి ఇవ్వాలి. 'విజయానికి స్వయంగా అనుమతి ఇవ్వడం' ద్వారా మనలోని సామర్థ్యాన్ని వెలికితీయవచ్చు," అని అన్నారు. అలాగే, జీవితంలో ఎదురయ్యే సంఘటనలకు కృతజ్ఞత తెలిపే అలవాటు పెంపొందించుకోవాలని సూచిస్తూ, 'కృతజ్ఞతా లేఖ' రాయడం ద్వారా ఆలోచనల్లో సానుకూలత పెరిగి మనసుకు ప్రశాంతత లభిస్తుందని వివరించారు. మానవ మేధస్సు మూడు స్థాయిలలో పనిచేస్తుందని – స్పృహ, ఉపస్పృహ, అవచేతన ఈ స్థాయిలను అర్థం చేసుకున్నప్పుడు భావోద్వేగాలను నియంత్రించే సామర్థ్యం పెరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో 90 శాతం విద్యార్థులు సెల్‌ఫోన్‌లలో ఇరుక్కుపోయి సమయాన్ని, ఆరోగ్యాన్ని, ఆలోచనలను వృథా చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. "మొబైల్‌లో గంటల తరబడి గడిపి చివరికి మనకు ఏమి దక్కుతోంది? అని మనమే మనల్ని మనం ప్రశ్నించుకోవాలి," అని పిలుపునిచ్చారు. మొబైల్ వాడకం అవసరమైన పరిమితుల్లో మాత్రమే ఉండాలని సూచించారు. మొబైల్ ఫోన్ టీవీలు, సినిమాలు, కెమెరాలను కూడా భర్తీ చేసిందని, ఇది ఇప్పుడు జీవితంలో ప్రధాన సాధనంగా మారిందని చెప్పారు. అయితే దాని వాడకంలో నియంత్రణ అవసరమని హెచ్చరించారు. అతిగా మొబైల్ వాడటం వల్ల శరీర ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని, కళ్లకు, మెదడుకు భారం పెరుగుతోందని వివరించారు. విద్యార్థులు మొబైల్‌ను తెలివిగా వినియోగించుకోవాలని, తమ సమయాన్ని సద్వినియోగం చేసుకుని పుస్తక పఠనం మరియు జ్ఞానార్జన పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. వారోత్సవాల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వివిధ విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోటి సంతకాలతో కూటమి కోటలు బీటలు : ఎమ్మెల్సీ అప్పిరెడ్డి



**గుంటూరు మేజర్ న్యూస్ :** కోటి సంతకాలతో కూటమి కోటలు బీటలు వారడం ఖాయమని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి స్పష్టం చేశారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పెల్లుబుకుతున్న ప్రజాగ్రహ జ్వాలల్లో ప్రభుత్వం మాడి మసి అవక తప్పదని ఆయన తేల్చి చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పిలుపు మేరకు వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య ఆధ్వర్యంలో వైద్య కళాశాలలను ప్రైవేటీకరించే ప్రభుత్వ దుర్మార్గపూరితమైన విధానాలకు నిరసనగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఆదివారం బృందావన్ గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని లేళ్ళ అప్పిరెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, రాజకీయాల్లో రెండే రెండు రకాలు ఉంటాయని తెలిపారు. ఒకటి నమ్మకమైతే రెండోది నయవంచన అని చెప్పారు. నమ్మకానికి ప్రతిరూపం వైయస్ జగన్ అయితే.. నయవంచనకు నారా చంద్రబాబు నాయుడు బ్రాండ్ అంబాసిడర్ అని పేర్కొన్నారు. కనుకనే వైయస్ జగన్ తన హయాంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీలను రాష్ట్రానికి తెచ్చి పెడితే,అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లు వాటిని చంద్రబాబు అప్పనంగా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫలితంగా ఇటు పేద విద్యార్థులు వైద్య విద్యకు, అటు పేద ప్రజలు వైద్యానికి దూరమవుతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆ అనర్థం జరగకుండా ఉండేందుకే వైయస్ జగన్ ప్రత్యేకమైన కార్యాచరణ రూపొందించి పోరుబాట పట్టినట్లు ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి వెల్లడించారు. అందులో ప్రధాన భాగమైన కోటి సంతకాల సేకరణకు అనూహ్య స్పందన లభిస్తున్నట్లు ఆయన చెప్పారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి చెప్పినట్లు, "మన కంట నీరు తుడిచే నిజమైన నాయకుడు ఒక్క వైయస్ జగన్ మాత్రమేనని పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఆయన పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ సంతకాల సేకరణ ఉద్యమంలో సంపూర్ణంగా భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, గీతా మందిరం ఛైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వినోద్, రీజనల్ కో ఆర్డినేటర్ విఠల్, విద్యార్థి నేతలు బాజి, రవి, జగదీష్, రాజేష్, అజయ్, కరీం, కిరణ్, సాదిక్, వినేష్, అరుణ్, హోసన్న, ప్రభు, యష్, సాయి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రేపు ఏసీ కళాశాలలో అవగాహన ఎగ్జిబిషన్ : పులి శ్రీనివాసులు



**గుంటూరు మేజర్ న్యూస్:** సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమంలో భాగంగా గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జీఎస్టీ పై అవగాహన ఎగ్జిబిషన్ను ఈ నెల 14వ తేదీన బీసీ కాలేజీ నందు నిర్వహించనున్నట్టు కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. "బిల్డింగ్ డెవలపర్స్ కన్‌స్ట్రక్షన్ మెటీరియల్స్" అంశంపై క్రెడాయ్, నరేడ్కో, బిఏఐ సభ్యులు, బిల్డర్లు, డెవలపర్లు, కాంట్రాక్టర్లు, కన్‌స్ట్రక్షన్ మెటీరియల్ సప్లయర్లు (సిమెంట్, పెయింట్స్, ఇంటీరియర్, ఎక్స్టీరియర్), హార్డ్‌వేర్ షాపులు, ఇతర సంబంధిత వ్యక్తులకు ఎగ్జిబిషన్, అవగాహన కార్యక్రమం ఈ నెల 14(మంగళవారం) ఉదయం 10 నుండి సాయంత్రం 7 గంటల వరకు ఏసి కాలేజీ ప్రాంగణంలో నిర్వహిస్తున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో పాల్గొని జీఎస్టీ అనుగుణ ఇన్వాయిసింగ్ విధానం, ధర పారదర్శకతను ప్రతిబింబించే విధంగా ఆయా సంస్థల స్టాల్స్ ఏర్పాటు చేసుకోవచ్చని, స్టాల్స్ కోసం నగరపాలక సంస్థ సిటి ప్లానర్ రాంబాబు (98499 08390) ని సంప్రదించవచ్చని తెలిపారు.

## ఎస్‌యువిగా.. టాటా పంచ్

**గుంటూరు మేజర్ న్యూస్ :** టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ 2025 సెప్టెంబర్‌లో దేశీయ అమ్మకాలలో రెండవ స్థానంలో నిలిచింది, దీని విజయానికి బలమైన మరియు విభిన్నమైన ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో కారణం. ఈ వృద్ధిలో టాటా పంచ్ ముందంజలో ఉంది. అదే కాలంలో భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన ఐదు కార్లలో ఒకటిగా నిలిచింది. పెట్రోల్, సిఎన్జి, ఎలక్ట్రిక్ వేరియంట్లలో లభించే పంచ్, తన కాంపాక్ట్ మార్కెట్, నో కాంప్రమైజ్ ఎస్‌యువి ఫీచర్లు, క్లాస్ లీడింగ్ సౌకర్యాలతో కస్టమర్లకు ఇష్టమైన ఎంపికగా మారింది. దేశవ్యాప్తంగా మొదటిసారి కారు కొనుగోలుదారుల్లో 69 శాతం మంది పంచ్‌ను ప్రాధాన్య ఎంపికగా ఎంచుకున్నారు. ఏప్రిల్ నుండి సెప్టెంబర్ 2025 వరకు ఆంధ్రప్రదేశ్‌లో టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ మొత్తం అమ్మకాలలో పంచ్ 25 శాతం వాటాను సాధించి, రాష్ట్రంలోని అత్యంత ప్రియమైన కార్లలో ఒకటిగా నిలిచింది. ప్రత్యేకంగా గుంటూరులో, ఈ ఎస్ యు వి అమ్మకాల్లో 2 రెట్లు గణనీయమైన వృద్ధి సాధించింది. దాని బోల్డ్, స్పోర్టీ , యూత్‌ఫుల్ డిజైన్, టెక్–ఫార్వర్డ్ ఫీచర్లు, మరియు సెగ్మెంట్‌లో అత్యుత్తమ భద్రత స్టార్ ఈవీ వెర్షన్ కోసం 5 స్టార్ పంచ్‌కు అద్భుతమైన విలువను అందిస్తాయి. ఇటీవలి జీఎస్టి సంస్కరణల ద్వారా ఈ విలువ మరింత పెరిగింది. నవరాత్రి 2025 సమయంలో, టి యం పి వి యొక్క జాతీయ అమ్మకాలలో పంచ్ 33 శాతం వాటాను కలిగి ఉండడం ద్వారా,దేశంలో అత్యంత విశ్వసనీయ , ప్రాధాన్యమున్న వాహనాల్లో ఒకటిగా తన స్థానాన్ని మరింత స్థిరపరుచుకుంది.

## టపా'కా'సుల దందా..!

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు సైతం దీపావళి వేళ చిలకలూరిపేట లోని ఈ వ్యక్తి షాపు వద్ద నుండి అమ్యామ్యాలతో పాటు పిల్లలకు టపాకాయలు తీసుకుపోవడం గమనార్హం. అయితే ఈ క్రాకర్స్ వ్యాపారానికి తగ్గట్టు ఆ వ్యాపారి పన్నులు మాత్రం చెల్లించడం లేదట. కమర్షియల్ టాక్స్ అధికారులకు మాత్రం పెద్ద మొత్తంలో చేతులు తడిపి వ్యాపారాన్ని కొనసాగించు కుంటున్నాడనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

**అధికారులకు పేలుతున్న మామూళ్లు..**

ఉమ్మడి గుంటూరు జిల్లాకు ఎక్కువగా తమిళనాడు రాష్ట్రంలోని శివకాశి నుంచి టపాసులు దిగుమతి అవుతున్నాయి. ఇదంతా దాదాపు "జీరో" దందానే అని అంటున్నారు. కొంతమంది పేరు మోసిన డీలర్లు ఈ తతంగం నడిపిస్తున్నారని తెలిసింది. మూడు రోజుల వ్యాపారమే కదా అని కమర్షియల్ టాక్స్ అధికారుల వద్ద పంచాయతీ పెట్టి వారికి ముట్ట జెప్పేది ముట్టిన తర్వాత వ్యాపారుల నుంచి గంపగుత్తగా టాక్స్ను చెల్లించేలా ఒప్పందం కుదుర్చుకుంటున్నారని సమాచారం. రూ.5 లక్షల వ్యాపారం చేసే వ్యాపారి చేత కేవలం 30 రూ.వేల నుంచి 50 రూ.వేల కు మాత్రమే ట్యాక్స్ చెల్లించినట్లు ఓ డిడి ని సమర్పిస్తారనే విమర్శలున్నాయి. అంతే ఇక ఎన్ని రూ.లక్షల సరుకు విక్రయాలు చేపట్టినా ఆ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడరంటున్నారు.

**ప్రభుత్వ ఖజానాకు రూ.కోట్లలో గండి..**

మార్కెట్లో విక్రయించే ప్రతి వస్తువుకూ పన్నులు చెల్లించాలి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఒకే పన్ను ( జీఎస్టి ) విధానాన్ని ప్రభుత్వం తీసుకొచ్చింది. సరుకు తయారీ సమయంలో కానీ.. కొనుగోలు సమయంలో కానీ తప్పనిసరిగా ప్రభుత్వానికి జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది. టపాసులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెల్లించాల్సిన పన్నును ఉమ్మడి గుంటూరు జిల్లాలో న్యాయబద్ధంగా చేపట్టడం లేదు. అందుకు కమర్షియల్ టాక్స్ అధికారులకు అందుతున్న ముడుపులే కారణమనే విమర్శలు సర్వత్ర వ్యక్త మవుతున్నాయి. దీంతో ప్రభుత్వ ఖజానాకు రూ.కోట్లలో గండి పడుతోంది.

**చర్యలు శూన్యం**

ఈ దందాకు అధికారులు చేతివాటం చూపుతున్నట్టు పంపు చర్యలు శూన్యం అని చెప్పవచ్చు. దీపావళి వచ్చిందంటే సంబంధిత అధికారులకు వారం పది రోజుల ముందుగానే పండగ వస్తుంది. క్రాకర్స్ గూడాలైజమానులు ముందుగానే ముడుపులపై చెప్తే బీచ్ గా అడుగులు వేస్తున్నాం పంపు వారికి కాసులు కురిపించే దిశగా ఈ పండుగ ఉంటుంది ఈ పండుగ ఉంటుంది. ఏది ఏమైనా సంబంధిత ఉన్నతాధికారులు ఇటువంటి వాటిపై చర్యలు చేపట్టాల్సిందిగా ప్రజల కోరుతున్నారు.

## దావుపల్లి తండాలో మెలియాయిడోసిస్ కలకలం

(మొదటి పేజీ తరువాయి)

పొందిన తర్వాత, అక్కడి వైద్యులు గుంటూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళమని సూచించారని తెలిపారు. గుంటూరులో పరీక్షలు చేయగా ఈ వైరస్ సోకినట్లు తేలడంతో, అనంతరం మంగళగిరి ఎన్.ఆర్.ఐ ఆసుపత్రిలో చికిత్స కొనసాగిస్తున్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. విషయం తెలుసుకున్న జిల్లా డిఎంహెచ్వో వెంటనే దావుపల్లి తండాను సందర్శించి, పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయాలని సూచించారు. గ్రామంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి, వైద్య బృందాలను పంపించారు. ఈ సందర్భంగా మరో వైద్య అధికారి మాట్లాడుతూ, "మెలియాయిడోసిస్ వ్యాధి అంటువ్యాధి కాదు. ఇది సాధారణంగా బురద గుంటలలో తిరగడం, లేదా మురికి నీటి కాలువల నుంచి వచ్చే దోమల కాట్ల వలన సోకే అవకాశం ఉంటుంది. శుభ్రత పాటించడం, తాగునీటిని మరిగించి తాగడం, వర్షాకాలంలో బయట బురదలో తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం" అని ప్రజలకు సూచించారు. గ్రామంలోని మురుగు కాలువలు అధ్వానంగా ఉండటంతో, పారిశుద్ధ్య కార్మికులు కాలువలను శుభ్రం చేసి బ్లీచింగ్ పొడి చల్లడం వంటి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రసాద్ మాట్లాడుతూ 'జిల్లా కలెక్టర్, డిఎంహెచ్ఓ ఆదేశాల మేరకు దావుపల్లి తండాలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండి, శుభ్రత పాటించాలి" అని తెలిపారు. ప్రస్తుతం స్థానిక ఆరోగ్య శాఖ అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు గ్రామంలో గృహాలను సందర్శించి, ప్రజలకు వ్యాధి నివారణపై అవగాహన కల్పిస్తున్నారు. మెలియాయిడోసిస్ వ్యాప్తి నిరోధానికి చర్యలు కొనసాగుతున్నాయి.

# అమ్మవారి బంగారం దొరికింది

**– ఆలయ డిప్యూటీ కమిషనర్ లీలా కుమార్**

**పెదకాకాని మేజర్ న్యూస్ :** శ్రీ భ్రమరాంబ అమ్మవారికి భక్తులు సమర్పించిన వడ్డాణంలో తగ్గిన బంగారంపై ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ వివరణ ఇచ్చారు. దేవస్థానమునకు సంబంధించి ఆగస్టు మాసములో గుంటూరు జోన్ కు చెందిన సహాయకమీషనర్ జ్యువలరీ వెరిఫికేషన్ అధికారిణి దేవస్థానము నందలి బంగారు వెండి ఆభరణముల మదింపు చేయునప్పుడు అర్చకులు ఆధీనములో ఉన్న అమ్మవారి వడ్డాణమును జ్యువలరీ వెరిఫికేషన్ అధికారిణి తూకమువేయగా 32గ్రాములు తగ్గినట్లుగా అర్చకులకు తెలియజేశారని చెప్పారు అనంతరము దేవస్థాన అర్చకస్వాములు సహచర అర్చకస్వాములతో కలిసి శ్రీభ్రమరాంబ అమ్మవారి గర్భాలయములో మరియు అమ్మవారి ఆభరణములు భద్రపరచు అర్చకుల ఆధీనములో ఉండు బీరువానందు వెతకగా వడ్డాణము నుండి ఊడిన కొన్ని ముక్కలు దొరికాయని , సదరు ముక్కలను కలిపితూకము వేయగా 32గ్రాములు ఉన్నాయని, అర్చకుల స్వాధీనములో ఉన్న వడ్రాణము 132 గ్రాములు ను సహాయ కమీషనర్ జ్యువలరీ వెరిఫికేషన్ అధికారిణిచే మదింపు చేయించు నిమిత్తం కార్యనిర్వహణాధికారి కార్యాలయమునకు అప్పగించారని తెలిపారు. దేవస్థానమువారు అర్చకులకు అప్పగించిన సమయము నందు ఉన్న 132గ్రాములు తూకముగల వడ్డాణములో ఎట్టి తరుగుదలకాని లేదాతూకము తక్కువగా ఉండుటకాని జరగలేదని తెలిపారు. వడ్డాణము నందలి ఊడిపోయిన ముక్కలను సహాయకమీషనర్ జ్యువలరీ వెరిఫికేషన్ అధికారిణికి చూపించి, మదింపు చేయించిన తదుపరి సదరు వడ్డాణమును యధ్ధాస్థితికి పునరుద్దరించి అర్చకులకు అప్పగించిన ఎడల వడ్డాణమును శ్రీ అమ్మవారికి యధాప్రకారము అలంకరించ గల వారమని కార్యనిర్వహణాధికారికి లిఖితపూర్వకముగా తెలియజేసినట్లు ఆలయ ఉపకమీషనరు లీలా కుమార్ తెలిపారు ఆలయ రికార్డుల ప్రకారము శ్రీ అమ్మవారి వడ్డాణము బంగారం పూర్తిగా ఉన్నదని ఈ విషయమందు అర్చకుల నిర్లక్ష్య వైఖరి పై శాఖాపరమైన చర్యలు తీసుకొంటునట్లు ఆలయ ఉప కమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు.

# పెదకూరపాడులో హైదరాబాద్ రైళ్లు ఆపించండి ఎంపీ సారు



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** గుంటూరు – హైదరాబాద్ మధ్య నడిచే పల్నాడు,రేపల్లె ఎక్స్ ప్రెస్ రైళ్లకు పెదకూరపాడు స్టేషన్లో హాల్ట్ ఇచ్చేలా ప్రయత్నించాలని కోరుతూ గ్రామస్తులు పల్నాడు ఎంపీ శ్రీ శ్రీకృష్ణ దేవరాయలును శనివారం ఉదయం ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. గత ఏడాది విజయవాడలో జరిగిన దక్షిణ మధ్య రైల్వే జోనల్ సమావేశంలో జనరల్ మేనేజర్ ఒక్క ఎక్స్ ప్రెస్ కు అయినా హాల్ట్ ఇస్తామని హామీ ఇచ్చారు.కానీ ఇంతవరకూ ఆ హామీ అమలు కాలేదు. ఈవిషయమై ఎంపీ దేవరాయలు మరోసారి స్పందించాలని సంబంధిత అధికారులతో మాట్లాడాలని వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా ఎంపీ స్పందిస్తూ తప్పనిసరిగా మరోసారి ప్రయత్నిస్తానని హామీఇచ్చారు. గుంటూరు డిజినల్ రైల్వే మేనేజర్ (డి. ఆర్. ఎం.) కు కూడా వినతి పత్రాన్ని ఇవ్వమని సూచించారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ రచయితల సంఘం (అరసం)రాష్ట్ర కార్యదర్శి కె. శరచ్చంద్ర జ్యోతిశ్రీ, క్రొసూరు మార్కెటింగ్ కమిటీ మాజీ అధ్యక్షులు బెల్లంకొండ రామగోపాలరావు, జిల్లా టిడిపి కార్యదర్శి అర్తిమళ్ల రమేష్, పల్నాడు జిల్లా రైతు సంఘం కార్యదర్శి భాష్యం ఆంజనేయులు, గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు, వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు వడ్లమూడి అప్పారావు, సీపీఐ మండల సహాయ కార్యదర్శి మాదినేని సుధాకర్ పాల్గొన్నారు.

# కన్న తల్లి కోసం లివర్ దానం

**– ఆపై క్యాన్సర్ బారిన కన్న కొడుకు**

**– క్యాన్సర్ శస్త్ర చికిత్స కు సాయం అందించాలని వేడుకోలు**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :**



తన క్యాన్సర్ శస్త్ర చికిత్స నిమిత్తం దయగల దాతలు స్పందించి ఆర్థిక సాయం అందించాలని ఓ యువకుడు వేడుకుంటున్నాడు. సేకరించిన వివరాల మేరకు.... కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన యర్రబల్లి షఫిఉల్లా (26) 2016లో ఇంటర్ తో పాటు హిబ్జ్ కోర్సు పూర్తి చేశాడు. ఉద్యోగ ప్రయత్నం చేస్తోన్న తరుణంలో 2017లో తండ్రి బాషా అనారోగ్యంతో మృతి చెందాడు. సరిగ్గా ఏడాది కాలం అనంతరం 2018 లో తల్లి బీబీ అనారోగ్యానికి గురైంది. లివర్ ఆపరేషన్ చేయాల్సి రావడంతో బంధువుల వద్ద అప్పు చేయడంతో పాటు ఏకంగా తన లివర్నే దానంచేసి ఎట్టకేలకు కన్నతల్లి ప్రాణాలను కాపాడుకున్నాడు. ఆ నాటి నుంచి కుమారుడు షఫిఉల్లా మసీదు ఇమామ్ గా విధులు నిర్వహిస్తూ తల్లి బీబీ కి చేదోడు వాదోడుగా ఉంటున్నాడు. ప్రస్తుతం షఫి ఉల్లా మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం బసవతారక నగర్ మస్జీద్ –ఎ–మొహమ్మద్ ఇమామ్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. అంతక ముందు గత రెండేళ్ల క్రితం షఫీ ఉల్లా అకస్మాత్తుగా కడుపునొప్పి, జ్వరం, జాండీస్, వాంతులకు గురై వైద్యులను సంప్రదించగా కడుపులో క్యాన్సర్ గడ్డలు ఉన్నట్లు నిర్ధారించారు. వీలైనంత త్వరితగతిన శస్త్ర చికిత్స చేయించుకోవాలని, ఇందుకు షుమారు రూ. 5లక్షల వరకూ ఖర్చవుతుందని తేల్చి చెప్పారు. గత ఏడేళ్ల క్రితం తన కన్నతల్లి లివర్ ఆపరేషన్ నిమిత్తం చేసిన అప్పులే ఇంత వరకూ తీరలేదని, ఈ నేపథ్యంలో రూ. 5లక్షలతో క్యాన్సర్ శస్త్ర చికిత్స చేయించుకునే ఆర్థిక స్థోమత తనకు లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. దయగల దాతలు స్పందించి తన క్యాన్సర్ శస్త్ర చికిత్స కు ఆర్థికసాయం అందించాలని వేడుకుంటున్నాడు. తనకు ఆర్థిక సాయాన్ని అందజేయాలనుకునే దాతలు తన ఫోన్ పే నెంబరు: 79815 61450 కు పంపాలని ఇమామ్ షఫీ ఉల్లా కోరుతున్నారు.

# విద్యార్థులకు పండ్లు పంపిణీ

**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :**

అస్వస్థతకు చికిత్స పొందుతున్న విద్యార్థులకు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కోడూరి రాంబాబు పండ్లు పంపిణీ చేశారు. ఆదివారం మధ్యాహ్నం స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపం, అన్నపర్రు బీసీ హాస్టల్ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోడూరి రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులు అస్వస్థతకు గురవ్వడం బాధాకరం అని, ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా అందరూ కోలుకుంటున్నారని, హాస్టల్లో మెరుగైన వసతులు కల్పించే విధంగా కృషి చేస్తామని అయన అన్నారు. అయన వెంట తహసీల్దార్ హేనప్రియ, డెప్యూటీ తహసీల్దార్ కరీముల్లా, ఎన్ ఆర్ ఐ లాస్ ఏంజెల్స్ టీడీపీ అధ్యక్షులు ఆళ్ల వెంకట్, ఐటీడీపి కార్యదర్శి దివ్వి నాగరాజు, జంపని హనుమంతురావు, రామినేని శ్రీనివాసరావు, నిమ్మగడ్డ గోపి, పలువురు టీడీపీ నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



# ఉచిత మెగా వైద్య శిబిరానికి అపూర్వ స్పందన



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

ఆదివారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కే జి ఎఫ్ స్వచ్ఛంద సేవా సంస్థ , నార్ల ఫౌండేషన్ సంయుక్తంగా నరసరావుపేట స్థానిక పెద్ద చెరువు తొమ్మిదో లైన్ లోని బీసీ కమ్యూనిటీ హాల్ లో ఊపిరితిత్తులు శ్వాసకోశా వ్యాధుల నిపుణులు డాక్టర్ కొల్లి కృష్ణ చైతన్య ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగినది ఈ యొక్క వైద్య శిబిరంలో 127 మంది రోగులకు వైద్య పరీక్షలు చేయటం జరిగింది. వారు వచ్చి డాక్టర్ ని సంప్రదించి తగిన ఉచిత వైద్య పరీక్షలు చేయించుకొని సలహాలు సూచనలు తీసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మన నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమా నిర్వాహకులు నార్ల మారుతి బాబు మాట్లాడుతూ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి, తెలుగుదేశం నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, క్లస్టర్ ఇంచార్జి వాసిరెడ్డి రవి, నరసరావుపేట తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గట్టుపల్లి సత్యనారాయణ, నరసరావుపేట మండలం తెలుగుదేశం దేశం పార్టీ అధ్యక్షులు బండారుపల్లి విశ్వేశ్వరరావు, నరసరావుపేట నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బసవేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి వేముల బాలు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు మడక ప్రసాద్, 25వ వార్డు ఇంచార్జి మరియు క్లస్టర్ ఇంచార్జి కావూరి శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు మొగలిపువ్వు లక్ష్మీ, జిల్లా సమైక్య అధ్యక్షురాలు షేక్ అఖిల, జనసేన వీర మహిళా నాయకురాలు అంబటి రేణుకా, రొంపిచర్ల మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గాడిపర్తి సురేష్, షాది ఖానా చైర్మన్ రెహమాన్,రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ మన్నన్ షరీఫ్, బీజేపీ నాయకులు రంగిశెట్టి రామకృష్ణ, మూడో వార్డు ప్రెసిడెంట్ సయ్యద్ భాష, సెక్రెటరీ అర్జున్, నరసరావుపేట మండల ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, లింగంగుంట సొసైటీ వైస్ చైర్మన్ భాష, పట్టణ తెలుగు మహిళ కార్యదర్శి రంగమ్మ, పట్టణ ఐ టీడీపీ అధ్యక్షులు మస్తాన్వలి, షాదిఖాన్ మాజీ ప్రెసిడెంట్ ఎస్ ఎన్ ఎస్ బుజ్జి, తెలుగు యువత అధికార ప్రతినిధి కత్తి రఫీ, మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వంకాయలపాటి రవి, 25వ వార్డు ప్రసిడెంట్ పొడపాటి బ్రహ్మయ్య, టిడిపి సీనియర్ నాయకులు ఈదర శ్రీనివాసరావు, జాస్తి బాబు, గుత్త వెంకటేశ్వర్లు, యూనిట్ ఇన్చార్జి బండారుపల్లి శ్రీనివాసరావు, తిరుమలకొండ మంగ, గురవయ్య, జానీ, గవర్నమెంట్ హాస్పిటల్ కమిటీ మెంబర్ హనుమత్ ప్రసాద్, ప్రోగ్రాం కమిటీ చైర్మన్ తాళ్లూరి సత్యనారాయణ, తన్మయ్ సుబ్బారావు, టిడిపి నాయకులు కన్యాదార రాజు,పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు బడే బాబు, మార్గదర్శి మస్తాన్ వలి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వనమా శివ, నరసరావుపేట రేషన్ డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బంగారం, తెలుగుయువత నాయకులు ఖాసిం, హరికృష్ణ, డీజే శివ, ఏ టి ఎం మంజూరు, ఆవుల రమణ, బీసీ నాయకులు కోర్నపాటి సంజీవరావు, దమ్ముటి మల్లికార్జునరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# శరణాలయం బాలబాలికలకు అన్నదానం



**మంగళగిరి, మేజర్ న్యూస్ :**

మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి చినకాకాని షైన్ ఆనంద శరణాలయంలో జిల్లా టీడీపీ పద్మశాలియ సాధికారిక సభ్యులు జొన్నాదుల బాలకృష్ణ తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం బాలబాలికలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బాలకృష్ణ మాట్లాడారు. రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్స్ఫూర్తితో గతంలో ఇదే శరణాలయంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. తన పుట్టినరోజును శరణాలయం బాల బాలికల మధ్య జరుపుకోవడం, వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా శరణాలయంకు తమ వంతు సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు గౌడ్, టీడీపీ నాయకులు పింజర్ల రాజు, బిట్రా కోటేశ్వరరావు, యేమినేని మోహన్, టంటం కోటేశ్వరరావు, బిట్రా నాని, కాట్రు కృష్ణ, లక్ష్మణ్, జొన్నాదుల జగదీష్, బాకా సాయి, నాని, శరణాలయం నిర్వాహకురాలు సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా నవులూరు రైల్వే గేట్ సమీపంలో విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుపుతున్న స్మైల్ ఓల్డేజ్ హోమ్ లో జిల్లా టీడీపీ పద్మశాలియ సాధికారిక సభ్యులు జొన్నాదుల బాలకృష్ణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని టీడీపీ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ్ మాట్లాడారు. బాలకృష్ణ తన గోల్డ్ వృత్తిని చేసుకుంటూనే, సమాజంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. టీడీపీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నారన్నారు. సంపూర్ణ ఆయురారోగ్యాలతో బాలకృష్ణ ఉన్నత పదవులు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వాకా మాధవరావు గౌడ్, రుద్రు మురళి, తన్నీరు కృష్ణ, బాపనపల్లి ప్రసాద్, కాట్రు కృష్ణ, గోసాల రాఘవ, జొన్నాదుల వెంకట రామాంజనేయులు, హోమ్ నిర్వాహకురాలు కాగితాల స్వాతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తురకపాలెం బాధితులకు ఆర్థిక సాయం

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** ఇటీవల తురకపాలెం గ్రామంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం బసటగా నిలిచింది. ఆకస్మిక మరణాలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందిస్తూ మరణించిన ఒక్కో వ్యక్తి కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. స్థానిక ఎమ్మెల్యే రామాంజనేయులతో కలిసి కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆదివారం వారికి సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ... తురకపాలెం తరహాలో అనారోగ్యాలు ప్రబలినప్పుడు కంటికి రెప్పలా ప్రజలను కాపాడుకోవాల్సిన అవసరం అందరి పైన ఉంది. ఆరోగ్యంపై అవగాహన లేక కొందరు ప్రైవేటు హాస్పిటల్ కి వెళ్లి, డయాగ్నోసిస్ ఆలస్యం కావడం వలన పరిస్థితి చేయి జారిపోయిన ఘటనలు ఏర్పడ్డాయి. కొద్దిరోజుల క్రితమే మరో మహిళ కూడా ఈ తురకపాలెంలో మరణించడం జరిగింది అయితే, ఆమె వేరే అనారోగ్య కారణాల వల్ల చనిపోయినప్పటికీ మానవతా దృక్పథం కొద్దీ ఆమెకు కూడా సహాయం అందించే చర్యలు తీసుకుంటున్నాము. అనారోగ్య సమస్యలు ఇక్కడ ప్రజలినప్పుడు రాష్ట్రస్థాయి నుంచి నిపుణుల నేతృత్వంలో పర్యవేక్షణ, కొన్ని ఆరోగ్య పరీక్షలు నిర్వహించాము. మా ఈ ప్రయత్నానికి అన్ని రకాలుగా సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వుగ్గిరాల సీతారామయ్య, జనసేన పార్టీ నాయకులు కొర్రపాటి నాగేశ్వరరావు, గ్రామ సర్పంచ్ డబ్బురి సూర్యప్రకాశరావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సభలో ఉద్రిక్తత....

తురకపాలెంలో చెక్కుల పంపిణీ కార్యక్రమంలో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. స్థానిక శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ %-% ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐదు లక్షల రూపాయలను నేరుగా మీ ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఇది ఆయన చేసిన సహాయంగా గుర్తించండి," అని పేర్కొన్నారు. ఈ సహాయం మేము చేశామని ఎవరైనా చెబితే నమ్మవద్దు. ఎవరైనా డబ్బులు అడిగితే ఒక్కరూపాయి కూడా ఇవ్వొద్దు.. అని గ్రామస్థులకు సూచించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో అక్కడ ఉన్న వైఎస్సార్‌సీపీ నాయకులు వాదనకు దిగడంతో, అక్కడ స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు వెంటనే జోక్యం చేసుకొని వివాదాన్ని సద్దుమణిగించారు.

# జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీలు ప్రారభం

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** సువర్ణ కుటీర్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు మంగళగిరిలోని షంషేర్ ఖాన్ స్విమ్మింగ్ పూల్ నందు ఆంధ్రప్రదేశ్ మాస్టర్స్ స్విమ్మింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ వారు నిర్వహించిన 7th మాస్టర్ నేషనల్ స్విమ్మింగ్ ఛాంపియన్షిప్ – 2025కు దేశ నలు మూలన నుండి సుమారు 250 మందికి పైగా క్రీడాకారులు ఫ్రీ స్టైల్, బ్యాక్ స్ట్రోక్, బ్రెస్ట్ స్ట్రోక్ అండ్ బటర్ఫ్లై విభాగాలలో పాల్గొని అనేకమంది పథకాలు సాధించడం జరిగింది. ఈ పోటీలకు మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చందు పోటీల ప్రారంభోత్సవంలో పాల్గొని పోటీలను ప్రారంభోత్సవం చేశారు. పోటీల ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జ్ గౌరవనీయులు ఎన్ హరినాథ్, సైబర్ క్రైమ్ ఐజి ఆర్కే రామకృష్ణ లు పాల్గొని పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఈ సందర్భంగా హైకోర్టు జడ్జ్ ఎన్ హరినాథ్ మాట్లాడుతూ చిన్నపిల్లల నుండి పెద్ద వారి వం- కు స్విమ్మింగ్ చేయటం ఆరోగ్యానికి ఎంతో మంచిదని, స్విమ్మింగ్ తో శారీరక, మానసిక వికాసం కలుగుతుందని అన్నారు. నేటి ఉరుకులు పరుగులు జీవనంలో వ్యాయామం ఎంతో అవసరమని తెలిపారు. ప్రస్తుత రోజుల్లో ఒత్తిడి అధికంగా ఉంటుందని దీన్ని అధిగమించేందుకు స్విమ్మింగ్ లాంటి క్రీడలలో పాల్గొనడం చాలా మంచిద న్నారు. ఈ పోటీలు చూసిన తర్వాత నేను కూడా స్విమ్మింగ్ ప్రాక్టీస్ చేస్తానని, తర్వాత జరిగే స్విమ్మింగ్ పోటీలలో పాల్గొంటానన్నారు. సైబర్ క్రైమ్ ఐజి ఆర్కె రామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత సైబర్ క్రైమ్ ఎక్కువగా జరుగుతుందని యువత ఫోన్లో తెలియని మెసేజ్ లిం కులు, ఓటీపీలు లాంటివి ఓపెన్ చేయకూడదన్నారు. ప్రతి ఒక్కరికి దీనిపై అవగాహన ఉండేలా బాధ్యత తీసుకోవాలి అన్నారు. వ్యాయామం జీవితంలో ఒక భాగం గా అల వాటు చేసుకోవాలని అప్పుడే ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినం దనలు తెలిపారు.






అనంతరం సువర్ణ కుటీర్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మర్రి వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ 1956 లో స్విమ్మింగ్ పోటీలలో సంషేర్ ఖాన్ ఆంధ్రప్రదేశ్ తరపున ఓలంపిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించారని గుర్తు చేశారు. సంషేర్ ఖాన్ జ్ఞాపకార్థం సంషేర్ ఖాన్ సిమ్మింగ్ పూల్‌లో జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీలు నిర్వహించటం ఎంతో గర్వంగా ఉందన్నారు. సువర్ణకుటీర్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాల నుండి ఈ స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొన్న వారికి వసతి సౌకర్యం , భోజనం ఏర్పాటు చేయడం ఎంతో శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమానికి గుంటూరు జిల్లా మాస్టర్ స్విమ్మింగ్ అసోసియేషన్ తరుపున గౌరవ అధ్యక్షులు ఏడుకొండలు, అధ్యక్షులు రమణ రావు, ఉపాధ్యక్షులు రాంబాబు నాయక్, సుబ్బయ్య, జిల్లా సెక్రెటరీ సత్యనారాయణ, కోశాధికారి అఖిల్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెంకట్రావు, సాంబశివరావు, శ్రీనివాస్ సైలేంద్రబాబు, ఫణి కుమార్, ఇతర సభ్యులు చేతుల మీదుగా ఈ పోటీలకు వచ్చిన క్రీడాకారులకు అన్ని రకాల సదుపాయాలు సమకూర్చి క్రీడా పోటీలు విజయవంతం కావడానికి ముఖ్య పాత్ర పోషించారు.




# అన్నదానాన్ని యజ్ఞంలా భావించి మిగిలిన ఆహారాన్ని వృధా కానివ్వడం లేదు

**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** అన్నదానాన్ని యజ్ఞంలో భావించి మిగిలిన ఆహారాన్ని వృధా కానివ్వడం లేదని ఫంక్షన్ ఏదైనా ఆహారం మిగిలితే తమకు సమాచారం ఇస్తే మిగిలిన ఆహారాన్ని వృధా కాకుండా చూస్తామని జన చైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు అన్నారు. పెదకూరపాడు మండలంలోని హుస్సేన్ నగరం గ్రామానికి చెందిన మంచాల శ్రీకాంత్,మానస సూర్య కళ వివాహ ఫంక్షన్లో ఆదివారం మిగిలిన భోజనం గురించి సత్తెనపల్లి ఎల్ఐసి ఏజెంట్ల యూనియన్ అధ్యక్షులు మంచాల రమేష్ జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్ని బాబుకు శబ్ద యంత్రం ద్వారా సమాచారం ఇవ్వడంతో సంస్థ ప్రతినిధులు షేక్ లియాకత్ అలీ,సయ్యద్ ఖాదర్ భాష లు వెళ్లి మిగిలిన ఆహారాన్ని ఆటోలో ఎక్కించుకొని మండలంలోని 75 తాళ్లూరు గ్రామం తీసుకువెళ్లి శాంతి కాలనీ వాసులకు వడ్డించారు. ఈసందర్భంగా జన చైతన్య సమితి ప్రతినిధి షేక్ లియాకత్ ఆలీ మాట్లాడుతూ ఆకలితో ఎంతోమంది అలమటిస్తున్నారని మిగిలిన ఆహారం ఎక్కడ వృధా కాకుండా పేదవారికి పంపిణీ చేయడం లక్ష్యంగా తమ వంతు బాధ్యతగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఖాదర్ బాషా తదితరులు ఉన్నారు.




# నేడు మున్సిపాలిటీలో వ్యాపారవేత్తలతో జీఎస్టీ పై అవగాహన కార్యక్రమం

**గుంటూరు మేజర్ న్యూస్ :** సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమంలో భాగంగా గుంటూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో "జిఎస్టీ 2.0 సంస్కరణల వల్ల భవిష్యత్ ఆర్థిక ధోరణులు" అంశంపై ఆర్థిక నిపుణులు, చార్టర్డ్ అకౌంటెంట్లు, వ్యాపారవేత్తలతో సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో సెమినార్ జరుగుతుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో జిఎస్టీ, జిఎంసీ అధికారులు పాల్గొంటారని, నగరంలోని చార్టర్డ్ అకౌంటెంట్లు, వ్యాపారవేత్తలు పాల్గొని చర్చలో పాల్గొని, తమ సూచనలు, అభిప్రాయాలు తెలియచేయాలని కోరారు.



# ఆలయ అభివృద్ధికి విరాళం

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో గల శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ అభివృద్ధికి దాత లక్ష రూపాయల 1 16 విరాళమును అందజేశారు. అమ్మవారి దేవస్థానం అభివృద్ధి కి తెనాలి వాస్తవ్యులు కొర్ల కృష్ణ విరాళంనుఅందించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ మేరకు దాతను ఆలయ మర్యాదలతో సత్కరించి అమ్మవారి చిత్రపటమును తీర్థ ప్రసాదమును అందజేశారు.



# శెట్టుపల్లి పూర్ణ ను సన్మానించిన గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు




**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** ఇటీవల వైసీపీ స్టేట్ బీసీ సెల్ జాయింట్ సెక్రటరీ గా నియమితులైన పిడుగురాళ్ల కు చెందిన శెట్టుపల్లి పూర్ణ బాబు ను గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహేష్ రెడ్డి పూర్ణ ను దుస్సాలువాతో సన్మానించి సత్కరించారు. వైసీపీ ఆవిర్భావం నుండి శెట్టుపల్లి పార్టీ కోసం విశేష కృషి చేశారని, మున్సిపాలిటీ లో కూడా ఆయన మార్క్ చాటుకున్నాడని కాసు కొనియాడారు. తనను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే కు పూర్ణ కృతజ్ఞతలు తెలియజేశారు. పూర్ణ తో పాటు ముడేల వెంకటేష్ రెడ్డి, సీనియర్ లాయర్ దారా చెన్నయ్య, శివా యాదవ్ జడ్పీటీసీ , కొమర వెంకటేశ్వర్లు , చింతా సుబ్బారెడ్డి , పొట్ల చెరువు బుజ్జి , సిగరయ్య, కందులూరి శివయ్య, రావుల పల్లి చిరంజీవి, దేవరపు రత్తయ్య, గురుస్వామి, నాగరాజు, అయ్యప్ప, ఆవులయ్య, దుర్గారావు తదితరులు ఉన్నారు.

# వికసిత్ భారత్ బిల్డాన్-2025"లో పాల్గొంటున్న 75త్యాళ్ళూరు హైస్కూల్ విద్యార్థులు

**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** నీతి ఆయోగ్,అటల్ ఇన్నోవేషన్ మిషన్ సహకారంతో కేంద్ర విద్యాశాఖ'వికసిత్ భారత్ బిల్డాన్-2025' పేరుతో ఆన్‌లైన్ లో అతి పెద్ద కార్యక్రమాన్ని అక్టోబర్ 13న నిర్వహిస్తుంది. ఈ మెగా స్కూల్ ఇన్నోవేషన్ ఈవెంట్ లో స్వదేశీ, ఆత్మనిర్భర్ భారత్,వోకల్ ఫర్ లోకల్, సమృద్ధి భారత్' థీమ్స్‌తో ఈ కార్యక్రమం జరుగుతుంది. విద్యార్థులు మూడు నుంచి ఐదు మంది ఒక బృందంగా ఏర్పడి ఈ థీమ్స్ కు సంబంధించిన ఆవిష్కరణలు, సమస్యల పరిష్కారానికి ప్రయోగాలను రూపొందించి సమర్పిస్తారు. దీనిలో పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం 75త్యాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొంటున్నారు. అన్ని థీమ్స్ తోపాటు వోకల్ ఫర్ లోకల్ విభాగంలో ప్రత్యేకంగా అమరావతి విశిష్టతను మరియు అత్తలూరు ఆర్గానిక్స్ గురించి తమ ప్రాజెక్టును సమర్పిస్తారు. ఈ కార్యక్రమాన్ని హెచ్.ఎం ఎ. శ్రీనివాసరెడ్డి,ఎటిఎల్ ఇన్చార్జి జి. అరుణ ఇతర భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు పర్యవేక్షిస్తున్నారు. సమాజం లోని రకరకాల సమస్యలకు తమదైన శైలిలో విద్యార్థులు విభిన్న పరిష్కారాలు చూపించడమే ఈ ఈవెంట్ ముఖ్య ఉద్దేశము.



# రైల్వే ట్రాక్ కింద యువకుడు మృతి





**పెదకూరపాడు మేజర్ న్యూస్ :**
పెదకూరపాడు గ్రామానికి చెందిన ఆరుద్ర శివకృష్ణ(26) రైల్వే ట్రాక్ పై మృతి చెంది కనిపించాడు. ఆ ప్రాంత పొలానికి వెళ్లే రైతులు చనిపోయాడని బంధువులకు తెలియజేయడంతో వారు కన్నీరు మున్నీరు గా విలపిస్తున్నారు. వ్యవసాయ పనులు చేస్తూ ఉంటాడు. ఇతని తల్లిదండ్రులు చిన్న వయసులోనే చనిపోయారు. మేనమామ వద్ద ఉంటున్నాడు. వ్యవసాయ పనులు లేని సందర్భంలో కేబుల్ టీవీ రిపేర్లకు, ఏ పని ఉంటే ఆ పనికి వెళ్లేవాడని స్థానికులు చెప్తున్నారు. అందరితో కలిసిమెలిసి ఉండి అందరికీ సహకరించే వ్యక్తి హఠాత్తుగా ట్రాక్ వద్ద శవమై కనిపించడంతో సహచరులు యువకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

# నేటి నుండి క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ పై శిక్షణ తరగతులు

**– ఎంపీడీవో విష్ణు చిరంజీవి**



**మాచవరం, మేజర్ న్యూస్ :** నేడు 15, 17, తేదీల్లో మాచవరం ఎంపీడీవో కార్యాలయంలో క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ కార్యక్రమం పై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విష్ణు చిరంజీవి తెలిపారు 13వ తేదీన సర్పంచులకు మరియు ఉపసర్పంచ్ లకు 15వ తేదీన గ్రీన్ అంబాసిడర్స్ పారిశుద్ధ్య కార్మికులు మరియు మండల కోఆర్డినేటర్లకు 17వ తేదీన స్వయం సహాయక బృందాలు అనగా డ్వాక్రా మహిళలు వెలుగు కార్యాలయంలోని వివో ఏ లకు ఏ శిక్షణా తరగతులు జరుగుతాయి అన్నారు ఆయా తేదీల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఎంపీడీవో కార్యాలయం సమావేశం మందిరంలో ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తారు అన్నారు. తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

# సాంస్కృతి కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నెలవారి సాంస్కృతి కార్యక్రమాల్లో భాగంగా భువనచంద్ర టౌన్ హాల్ నందు శనివారం రాత్రి భూకైలాస్ పద్య నాటకం ప్రదర్శించబడింది. ఉషోదయ నాట్యమండలి చెరుకుపల్లి వారిచే నిర్వహించబడిన ఈ పద్య నాటకాని విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసరావు పేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ సుబ్బరాయ గుప్తా విఫలవాయి విజయకుమార్ పట్టణ అధ్యక్షులు గట్టుపల్లిసత్య నారాయణ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నాటక రంగ అభివృద్ధికి కళాకారులకు తన శక్తి వంచన లేకుండా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదరవాడ అరవింద బాబు మాట్లాడుతూ కళారంగాన్ని ప్రోత్సహించాలని తన సహాయ సహకారాలు ఎల్లవేళలా కళారంగానికి ఉంటాయని టౌన్ హాల్ అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు టౌన్ హాల్ కమిటీ చైర్మన్ జవ్వాజివెంకటరావు పేరున అందరికీ తన అభినందనలు తెలియజేశారు.



# ఏపీ రాష్ట్ర ప్రత్యేక రక్షణాదళం ఆవిర్భావ దినోత్సవ రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్

**గుంటూరు మేజర్ న్యూస్ :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం (ఏపీ ఎస్పీఎఫ్) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నందు 14 అక్టోబర్ 2025 నుండి నిర్వహించబడును. ఈ యొక్క క్రీడా పోటీలు నందు వాలీబాల్ బ్యాట్మెంటన్, 100 మీటర్స్ 400 మీటర్స్ 5 కే ఎం ఎస్ రన్ నిర్వహించనున్నారు. కార్యక్రమానికి సుమారు 400 మంది ప్లేయర్స్ క్రీడల్లో పాల్గొనున్నారు. కార్యక్రమాన్ని డిజి, ఎస్పిఎఫ్ డా. త్రివిక్రమ వర్మ, ఐజి . బి.వి.రామి రెడ్డి హాజరుకానున్నారని ఎస్పిఎఫ్ విజయవాడ జోన్ కామాండెంట్ ముద్దాడ శంకర్రావు గారు తెలియపరిచారు.

# రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం

**వినుకొండ మేజర్ న్యూస్ :**
పాఠశాలల్లో పేద విద్యార్థులకు మెరుగైన వసతుల కల్పన కోసం కృషి చేయుచున్న రోటరీ క్లబ్ సభ్యులు అభినందనీయులని లయోలా హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఫాదర్ అవినాష్ అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక లయోలా హైస్కూల్ ఖో ఖో, వాలీ బాల్ టీమ్స్ విద్యార్థులకు రోటరీ క్లబ్ అఫ్ గ్రేటర్ వినుకొండ వారు గుమ్మా శ్రీకాంత్ రెడ్డి మరియు షేక్ మస్తాన్ నాగేంద్రుడు (మాస్టర్) సహకారంతో క్రీడా దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు యేరువ వేంకటనారాయణ, ఉపాధ్యక్షులు పెనుగొండ శ్రీనివాసరావు, కార్యదర్శి షేక్ బాజీ, కోశాధికారి పొత్తూరి నవీన్ సుధాకర్, రోటరీ జోనల్ చైర్మన్ (ఎన్విరాన్మెంట్ ) ఆలా శ్రీనివాసరావు, క్లబ్ మాజీ అధ్యక్షులు గుమ్మా శ్రీకాంత రెడ్డి లయోలా హై స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు బండారు కొండలు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక వెసులుబాటు కల్పిస్తున్న కమ్మ జన సేవాసమితి

**– మన్నవ మోహనకృష్ణ వెల్లడి**

**గుంటూరు, మేజర్ న్యూస్ :**



గుంటూరు కమ్మజన సేవా సమితి బాలికల హాస్టల్‌లో ఆదివారం జరిగిన తల్లిదండ్రుల సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... గొప్ప సంకల్పంతో ఆర్థిక ఇబ్బందులతో చదువుకోలేని బాలికలకు తక్కువ ఫీజుతోనే కమ్మజన సేవా సమితి హాస్టల్ వసతి కల్పిస్తోందన్నారు. కమ్మ జన సేవా సమితి ఏర్పాటు చేసి ఎంతోమంది పేద విద్యార్థినులు చదువుకు సహాయపడుతున్న కమ్మ జన సేవా సమితి కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి నారా లోకేష్ కృషితో రాష్ట్రంలో అనేక కంపెనీలు పెట్టుబడుల ద్వారా లక్షలాది ఉద్యోగాలు తీసుకొస్తున్నారు, మీరంతా కష్టపడి చదివి మంచి ఉద్యోగాలు సాధించి మీ తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని మన్నవ మోహనకృష్ణ సూచించారు.



# నిబంధనలకు విరుద్ధంగా బాణాసంచా విక్రయిస్తే చర్యలు

**– ఎస్పీ వకుల్ జిందాల్**

**గుంటూరు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్ :**
దీపావళి పండుగ సందర్భంగా జిల్లాలో బాణాసంచా విక్రయ, నిల్వ కేంద్రాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తగిన ఎ ఉంటుందని జిల్లా వకుల్ జిందాల్ ఎస్పీ తెలిపారు. బాణాసంచా దుకాణాలు, నిల్వ కేంద్రాలు ప్రభుత్వ అనుమతుల తోనే నడపాలని, భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘిం చిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి బాణాసంచా దుకాణం వద్ద నీరు, ఇసుక, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్, బకెట్లు మరియు ఇతర అగ్నిమాపక పరికరాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలి. దుకాణం లేదా నిల్వ కేంద్రం లోపల ధూమపానం, మంటలు లేదా విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కి కారణమయ్యే వస్తువులు పూర్తిగా నిషేధించాలి. విక్రయ కేంద్రాలను జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాలకు మరియు నివాస ప్రాంతాలకు దూరంగా ఏర్పాటు చేయాలి. మైనర్లు లేదా పిల్లలను విక్రయ కార్యకలాపాలలో నియమించడం పూర్తిగా నిషిద్ధం. ఏదైనా అగ్నిప్రమాదం సంభవించినప్పుడు వెంటనే ఫైర్ సర్వీస్ 101 లేదా డయల్ 112 కి సమాచారం ఇవ్వాలి.



విక్రేతలు అగ్నిమాపక విభాగం నుండి అవసరమైన అనుమతులు, భద్రతా సర్టిఫికెట్లు పొందాలి. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో బాణాసంచా విక్రయ మరియు నిల్వ కేంద్రాలపై అనుమతులు, భద్రతా ప్రమాణాల పరిశీలన జరుగుతోందని ఎస్పీ తెలిపారు.

# ఈనెల 9న రెడ్ల కార్తీక వన సమారాధన



**వినుకొండ మేజర్ న్యూస్ :** శ్రీ యోగి వేమా రెడ్డి సేవా సమితి వినుకొండ వారి ఆధ్వర్యంలో ఈనెల 9 న కార్తిక మాసంలో కార్తిక వన సమారాధన , ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో స్కాలర్షిప్ కార్యక్రమం వెల్లటూరు రోడ్డు లోని రెడ్డి సంఘం బిల్డింగ్ నందు జరుగును అని పెద్దలు నిర్వహించినట్లు సంఘ సభ్యులు తెలిపారు. అదేరోజు సాంస్కృతిక కారిక్రమాలు కూడా జరుగుతాయి దీనిలో భాగంగా కోలాటం, మహిళలకు లక్కిదీప్ కార్యక్రమాలు జరుగును అలాగే అర్హత ఉన్న స్కాలర్షిప్ అందుకొనే విద్యార్థులు ఈ నెల 31 తారీఖు లోపు అప్లై చేసుకోవాలని పెద్దలు నిర్ణయించారు అప్లికేషన్ గుడ్ షాపెడ్ స్కూల్ నందు గీతంస్ స్కూల్ నందు అందుబాటులో ఉంటాయి అని , ఈ వనబోజాలకు నాలుగు వేలమంది వస్తారు అని అంచనా వీరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా బస్టాండు నుండి రెడ్డి సంఘం బిల్డింగ్ వరకు బస్ సౌకర్యం ఏర్పాటు చేయటం జరిగింది అందరూ దీనిని వినియోగించుకోగలరు అని తెలియపరుస్తూ అలాగే డెంటల్ మెడికల్ క్యాంప్ , రక్తదానం కారిక్రమాలు జరుగును . వన భోజనాలు కార్యక్రమం లో రెడ్డి సోదర సోదరీమణులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యవర్గ సమావేశం లో పాల్గొన్న పెద్దలు ప్రెసిడెంట్ అరే శివారెడ్డి గారు మాట్లాడుతూ స్కాలర్షిప్ ని ప్రతి విద్యార్థి ఉపయోగించుకోవాలి కోరారు పెద్దిరెడ్డి సుధాకర్ రెడ్డి, యార%శీ% రామిరెడ్డి, వినుకొండ ఎంపీపీ వెంకటరామిరెడ్డి , నూజెండ్ల ఎంపీపీ జయరామి రెడ్డి, మూలే బాల చెన్నారెడ్డి, కొత్త కృష్ణారెడ్డి, జక్కిరెడ్డి సుబ్బారెడ్డి, భాస్కరరెడ్డి, సుందర్ రెడ్డి, తుమ్మా రామకృష్ణా రెడ్డి, లేళ్ల అంజిరెడ్డి, పప్పిరెడ్డి, రాజా రెడ్డి, కొండారెడ్డి , శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జయకృష్ణ రెడ్డి, బిక్కం వెంకట నారాయణ రెడ్డి, లోకిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, వెంకట రమణా రెడ్డి, ప్రకాష్ రెడ్డి, దశరథ రామ్ రెడ్డి, రెడ్డి సంఘం పెద్దలు పాల్గొన్నారు

# అధ్యయనం - ఆటంకాలపై ఆందోళన

### - విద్యార్థుల ఏకైక లక్ష్యం విద్య కావాలన్న ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి

**గుంటూరు మేజర్ న్యూస్ :** "విద్యార్థులు ముందు చదువుకోవాలి.. విద్య ద్వారానే ఎవరి జీవన స్థితిగతుల్లో అయినా సమూల మార్పు వస్తుందన్న వాస్తవాన్ని గుర్తెరగాలి ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అన్నారు. అదే సమయంలో చదువుకునే క్రమంలో ఎదురయ్యే ఆటంకాలపై ఎలుగెత్తి పోరాడాలి.. అప్పుడే అందరికీ విద్య అందుబాటులోకి వచ్చి సమాజంలో పేదరికపు చిమ్మ చీకట్లు తొలగి, ప్రగతి కాంతులు విరబూస్తాయి" అని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వ్యాఖ్యానించారు. బృందావన్ గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి విద్యార్థులతో భేటీ అయ్యారు. ఆదివారం జరిగిన కార్యక్రమానికి గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్ అధ్యక్షత వహించారు. లేళ్ళ అప్పిరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, నేను కూడా మీలాగే చిన్న కుటుంబం నుంచి విద్యార్థి దశలోనే రాజకీయాల్లో ప్రవేశించినట్లు చెప్పారు. మిమ్మల్ని చూస్తుంటే తాను విద్యార్థి నాయకుడిగా గడిపిన రోజులు గుర్తుకొస్తున్నాయని తెలిపారు. పానుగంటి చైతన్య కూడా మీలాగే విద్యార్థి రాజకీయాలలో ప్రవేశించి, అవకాశాలను అందిపుచ్చుకుని, ప్రస్తుతం రాష్ట్ర అధ్యక్షుడి స్థాయికి చేరుకున్నట్లు చెప్పారు. మీరంతా ఆకాశమే హద్దుగా తన పట్ల చూపిస్తున్న అనంతమైన ఆదరాభిమానాలు చూస్తుంటే నాకు తోడబుట్టిన తమ్ముళ్లు లేని లోటే తెలియడం లేదన్నారు. రక్తం పంచుకుని పుడితే తనకు మహా అయితే ఒక అన్నో.. ఒక తమ్ముడో.. ఉండే వారనీ.. కానీ ఇప్పుడు కులమేదైనా.. మతమేదైనా.. ప్రాంతం ఏదైనా.. మీతో ఏర్పడిన అనుబంధం జన్మజన్మలకూ విడదీయరానిదని స్పష్టం చేశారు.



దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి హయాం విద్యార్థులకు స్వర్ణ యుగమని లేళ్ళ అప్పిరెడ్డి తెలిపారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకంతో అందరికీ ఉన్నత విద్యను ఉచితంగా అందుబాటులోకి తెచ్చిన సంగతిని ఆయన గుర్తు చేశారు. తర్వాత ఆయన తనయుడు వైయస్ జగన్ నాలుగడుగులు ముందుకు వేసి మొత్తం విద్యారంగంలోనే విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. నాడు - నేడు, ఇంగ్లీషు మీడియంలో విద్య వంటి అనేక కార్యక్రమాలతో సమూలమైన మార్పులు తెచ్చినట్లు వివరించారు. అయితే ప్రస్తుత పాలకులు ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను పూర్తిగా అటకెక్కించి పేద విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్నారని ధ్వజమెత్తారు. విద్యార్థి వ్యతిరేక విధానాలతో విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని నిందించారు. తాజాగా వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా మన రాష్ట్రానికి సాధించి పెట్టిన వైద్య కళాశాలలను ప్రైవేటీకరించే దుశ్చర్యకు దిగజారారని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి ధ్వజమెత్తారు. ఈ అన్యాయంపై ప్రధానంగా పాలకులను ప్రశ్నించాల్సిన బాధ్యత విద్యార్థులపైనే ఉందని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులు గళమిప్పితే లోకమే మారిపోతుందని.. ఇక ఈ కూటమి ప్రభుత్వం ఒక లెక్క కాదన్న సత్యాన్ని మరోమారు సమాజానికి చాటి చెప్పాల్సిన సమయం ఇదేనని ఆయన పేర్కొన్నారు. దానికి తొలి మెట్టుగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యార్థుల తరుపున రాష్ట్రవ్యాప్తంగా రాజీ లేని పోరాటానికి సిద్ధమైన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు సంపూర్ణ మద్ధతుగా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వినోద్, రీజనల్ కో ఆర్డినేటర్ విఠల్, విద్యార్థి నేతలు బాజి, రవి, జగదీష్, రాజేష్, అజయ్, కరీం, కిరణ్, సాదిక్, వినేష్, అరుణ్, హెూసన్న, ప్రభు, యష్, సాయి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ కు మంగళగిరి రూరల్ సీఐ శ్రీనివాసరావు

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి రూరల్ సీఐ శ్రీనివాసరావు ను వీఆర్ కు పంపుతూ జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. గత నెల 27వ తేదీన విధుల్లో ఉన్న హైకోర్టు డ్రైవర్ లక్ష్మీ నారాయణ పై రూరల్ సీఐ శ్రీనివాసరావు చేయి చేసుకుని అసభ్య పదజాలంతో దూషించారు. అంతటితో ఆగకుండా ఇద్దరు కానిస్టేబుళ్లను పిలిపించి హైకోర్టు డ్రైవర్ లక్ష్మి నారాయణ తో పాటు హైకోర్టు కేసులకు సంబంధించి ఫైల్స్ ఉన్న వాహనాన్ని సైతం రూరల్ స్టేషన్ కు తరలించాలని ఆదేశించారు. హైకోర్టు కేసులకు సంబంధించిన ఫైళ్లు జడ్జిలకు అందజేయడం అత్యవసరమని డ్రైవర్ లక్ష్మీ నారాయణ వేడుకున్నా రూరల్ సీఐ శ్రీనివాసరావు ఏ మాత్రం ఖాతరు చేయలేదు. తనపై జరిగిన దాడి ఘటనను లక్ష్మీ నారాయణ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు ప్రయత్నించగా ఓ పోలీస్ కానిస్టేబుల్ ఆయన సెల్ ఫోన్ ను సైతం బలవంతంగా లాక్కొన్నారు. స్టేషన్ కు వెళ్లాక కూడా ఫోన్ అడిగినా ఇవ్వలేదు. వ్యాన్ లో అత్యవసర ఫైళ్ల గురించి చెప్పగా అంత అత్యవసరమైతే జడ్జీలే ఫోన్ చేస్తారు లే అంటూ కానిస్టేబుళ్లు దురుసుగా మాట్లాడారు. లక్ష్మీ నారాయణ కొద్దిసేపు బ్రతిమిలాడిన తరువాత ఆయనకు ఉన్నతాధికారి ఫోన్ నెంబరు రాసుకునేందుకు సెల్ ఫోన్ ఇచ్చారు. నెంబరు రాసుకుని మరో వ్యక్తి ఫోన్ నుంచి జరిగిన విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం లక్ష్మినారాయణ ను పంపించి వేశారు. తనపై మంగళగిరి రూరల్ సీఐ శ్రీనివాసరావు చేయి చేసుకోవడంపై లక్ష్మినారాయణ పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎట్టకేలకు మంగళగిరి రూరల్ పోలీసులు బీఎన్ ఎస్ సెక్షన్ 132, సెక్షన్ 115(2) ల కింద కేసు నమోదు చేశారు. ఈనేపథ్యంలో రూరల్ సీఐ శ్రీనివాసరావు ను వీఆర్ కు పంపుతూ జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు తాజాగా ఆదేశాలు జారీ చేశారు.



# ఎస్‌యూడీ లైఫ్ నిఫ్టీ ఆల్ఫా 50 ఇండెక్స్ ఫండ్ ప్రారంభం

Star Union Dai-ichi
Life Insurance
A joint venture of
Bank of India | Union Bank of India | Dai-ichi Life

**గుంటూరు మేజర్ న్యూస్:** స్టార్ యూనియన్ డాయి ఇచీ లైఫ్ ఇన్సూరెన్స్ (ఎస్‌యూడీ లైఫ్) సంస్థ, "ఎస్‌యూడీ లైఫ్ నిఫ్టీ ఆల్ఫా 50 ఇండెక్స్ ఫండ్" అనే కొత్త ఫండ్‌ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా ఎస్‌యూడీ లైఫ్ చీఫ్ ఇన్వెస్ట్మెంట్ ఆఫీసర్ ప్రాశాంత్ శర్మ మాట్లాడుతూ ఈ ఫండ్ నిఫ్టీ ఆల్ఫా 50 ఇండెక్స్‌ను అనుసరిస్తుందని, ఇది భారతదేశంలోని స్థిరమైన, మార్కెట్‌ను మించిన పనితీరు చూపే కంపెనీలను గుర్తించడానికి రూపొందించిన స్మార్ట్ బీటా బెంచ్‌మార్క్‌గా నిలుస్తుందని చెప్పారు. ఈ న్యూ ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ) అక్టోబర్ 6, 2025 నుండి అక్టోబర్ 24, 2025 వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ ఇండెక్స్‌లో భారతదేశంలోని అతి పెద్ద, అత్యంత లిక్విడ్ కంపెనీలలోంచి ఎంపికైన టాప్ 50 స్టాక్స్ ఉంటాయని, ఇవి తమ ఆల్ఫా స్కోర్ ఆధారంగా ఎంపిక అవుతాయన్నారు. అంటే మార్కెట్ రిస్క్‌ను సర్దుబాటు చేసిన తర్వాత కూడా మార్కెట్‌ను మించే రాబడులు అందించే సామర్థ్యాన్ని సూచిస్తుందని, ప్రతి స్టాక్ యొక్క ఇండెక్స్ వెయిటేజ్ దాని ఆల్ఫా స్కోర్ ప్రకారం నిర్ణయించబడుతుందన్నారు. "ఈ ఫండ్ ద్వారా ఇన్వెస్టర్లకు ఈక్విటీల్లో మరింత ఆలోచనాత్మక పెట్టుబడి అవకాశాన్ని అందిస్తున్నాం అన్నారు. మార్కెట్ పరిమాణాన్ని మాత్రమే కాకుండా, నిరంతరంగా మెరుగైన రాబడులు ఇచ్చిన కంపెనీల పనితీరుపై దృష్టిసారించడం దీని లక్ష్యం అని చెప్పారు. పద్ధతిగా పెట్టుబడి పెట్టడం, డేటా ఆధారంగా నిర్ణయాలు తీసుకోవడం ఇదే ఈ ఫండ్ సూత్రం అని, యూఎల్ఐపీ ఛార్జీలపై సున్నా శాతం జీఎస్టీ మినహాయింపు కారణంగా, పాలసీదారులు ఇప్పుడు మరింత సామర్థ్యంతోపాటు ఎక్కువ లాభ అవకాశాలను పొందగలరన్నారు" ఇండెక్స్ ప్రతి త్రైమాసికం రీబ్యాలెన్స్ అవుతుంది, మార్కెట్ పరిణామాలకు తక్షణ స్పందన ఇవ్వగలదిగా ఉంటుందన్నారు. ఎస్‌యూడీ లైఫ్ నిఫ్టీ ఆల్ఫా 50 ఇండెక్స్ ఫండ్ రంగాల పరిమితులు లేని వ్యూహంతో, స్థిరమైన ఆల్ఫా సాధన మరియు సమతుల్య రిస్క్ రిటర్న్ సంతులనం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మిడ్‌క్యాప్ ధోరణి మరియు హై ఆల్ఫా స్టాక్స్ పై దృష్టితో ఉన్న ఈ ఫండ్, భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో భాగస్వామ్యం కావాలనుకునే పాలసీదారులకు అనువైనది అని చెప్పారు.

# పి.జి.ఆర్.ఎస్ వివరాలకు టోల్ ఫ్రీ నంబర్ 1100

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో సమర్పించిన అర్జీల వివరాలను 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజి ఆర్ ఎస్) లోనే కాకుండా అర్జీలను మీకోసం వెబ్ సైట్ లోను సమర్పించవచ్చని చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్జీల వివరాలు Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లోనూ నమోదు చేసుకోవచ్చని చెప్పారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంతో సహా అన్ని కార్యాలయాల్లో ప్రజల సమస్యలు సోమవారం స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అర్జీల నమోదు, నమోదైన అర్జీల స్థితి, వాటికి సంబంధించిన సమాచారం తెలుసుకొనుటకు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. ప్రజలు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# ఈ నెల 29న జడ్పీ సర్వసభ్య సమావేశం


**గుంటూరు, మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 29వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి. జ్యోతిబసు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సర్వసభ్య సమావేశం 29వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కె. హెని క్రిస్టినా అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇతర సభ్యులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# ఏపీ రాష్ట్ర ప్రత్యేక రక్షణాదళం ఆవిర్భావ దినోత్సవ రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్

**గుంటూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం (ఏపీ ఎస్పీఎఫ్) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నందు 14 అక్టోబర్ 2025 నుండి నిర్వహించబడును. ఈ యొక్క క్రీడా పోటీలు నందు వాలీబాల్ బ్యాట్మెంటన్, 100 మీటర్స్ 400 మీటర్స్ 5 కే ఎం ఎస్ రన్ నిర్వహించనున్నారు. కార్యక్రమానికి సుమారు 400 మంది ప్లేయర్స్ క్రీడల్లో పాల్గొనున్నారు. కార్యక్రమాన్ని డిజి, ఎస్పిఎఫ్ డా. త్రివిక్రమ వర్మ, ఐజి. బి.వి.రామి రెడ్డి హాజరు కానున్నారని ఎస్పీఎఫ్ విజయవాడ జోన్ కామాండెంట్ ముద్దాడ శంకర్రావు గారు తెలియపరిచారు.

# సైబర్ పోలీసుల స్పెషల్ ఆపరేషన్

### - 59 మంది నిందితుల అరెస్ట్



**గుంటూరు మేజర్ న్యూస్ :** సినిమాల పైరసీ గ్యాంగ్ పై తెలంగాణ సైబర్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. వివిధ ఆపరేషన్ల ద్వారా 8 రాష్ట్రాల్లోని 59 మంది నిందితులను అరెస్ట్ చేశారు. ఈ మేరకు సెప్టెంబర్- 2025లో నమోదైన సైబర్ కేసులు, అరెస్ట్ వివరాలు వెల్లడించారు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు. సెప్టెంబర్‌లో మొత్తం రూ. 86,64,827లను బాధితులకు రిఫండ్ చేశారు సైబర్ పోలీసులు సెప్టెంబర్‌లో 320 NCRP ఫిర్యాదులు నమోదయ్యాయి.

**దేశవ్యాప్తంగా 257 కేసులు..**

320 కేసుల్లో 222 కేసులు సైబర్ క్రైమ్ పోలీస్‌స్టేషన్‌లలో.. మరో 106 కేసులు జోనల్ సైబర్ స్టేషన్‌లలో నమోదయ్యాయి. ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్ - 28, డిజిటల్ అరెస్ట్ -6, పార్ట్ టైమ్ ఇన్వెస్ట్‌మెంట్- 4 , మ్యాట్రిమోనియల్ ఫ్రాడ్ కేసులు- 2 , క్రెడిట్ కార్డ్ ఫ్రాడ్ - 4, మూవీ పైరసీ - 3, జాబ్ ఫ్రాడ్ - 1, ట్రేడింగ్ ఫ్రాడ్ - 1, సోషల్ మీడియా ఫ్రాడ్స్ - 4, ఇతర కేసులు - 2 నమోదయ్యాయి.

59 మంది నిందితులపై దేశవ్యాప్తంగా 257 కేసులు నమోదయ్యాయి. తెలంగాణలో మూవీ పైరసీ గ్యాంగుపై 74 కేసులు నమోదైనట్లు వెల్లడించారు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు.

**ఈ వెబ్‌సైట్ల ద్వారా చిత్రాల లీక్..**

నిందితుల దగ్గరి నుంచి మొబైల్ ఫోన్లు -43, చెక్ బుక్స్ -9, పాస్‌బుక్స్ , 23 డెబిట్ కార్డులు , ల్యాప్ ట్యాప్‌లు - 4, సిమ్ కార్డులు - 21, షెల్ కంపెనీ స్టాంప్- 1 స్వాధీనం చేసుకు న్నారు. మరోవైపు మూవీలను పైరసీ చేస్తున్న ఐదుగురు నిందితులని అరెస్ట్ చేశారు సైబర్ పోలీసులు. సింగల్, హిట్ ది థర్డ్ కేసు, కుబేర సినిమాల పైరసీ కేసుల్లో ఐదుమంది నిందితులని అరెస్ట్ చేశారు.

నిందితులు తెలంగాణ, తమిళనాడు, బీహార్, ఆంధ్రప్రదేశ్, గోవా రాష్ట్రాలకు చెందిన వారిగా గుర్తించారు. తమిళ్ బ్లాస్టర్స్ మూవీస్ రూల్స్ వంటి వెబ్‌సైట్ల ద్వారా పలు చిత్రాలను లీక్ చేస్తోంది ఈ మూవీ పైరసీ ముఠా. నిందితుల దగ్గర ఉన్న సీపీయూలు, ల్యాప్‌ట్యాప్స్, మొబైల్స్, హార్డ్ డిస్క్‌లని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సీజ్ చేశారు.

# అన్నేపర్రు హాస్టల్ వార్డెన్ సస్పెన్షన్

**గుంటూరు, మేజర్ న్యూస్:**

అన్నేపర్రు హాస్టల్ వార్డెన్ ఎన్.మార్కండేయులను సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.

గురువారం రాత్రి వసతి గృహంలో ఆహారం తీసుకుని విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. విధుల పట్ల నిర్లక్ష్య వైఖరికి సస్పెన్షన్ చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

# నేడు డయల్ యువర్ కమిషనర్ : కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు మేజర్ న్యూస్ :** నేడు నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి ఉదయం 9:30 నుండి 10:30 గంటల వరకు గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్ (0863-2224202) కార్యక్రమం నిర్వహిస్తున్నామని, కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు., అనంతరం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం కౌన్సిల్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 1 గంట వరకు జిఎంసి విభాగాధిపతులతో కలిసి ప్రజల నుండి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం తెలిపారు. అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవలసిందిగా ఆయన కోరారు

# కోడి పందెల స్థావరం పై పోలీసుల దాడి

**పెదకాకాని మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా ఎస్పీ రకుల్ జిందాల్ ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ ఏర్పాటు చేసిన స్పెషల్ టీం ఆధ్వర్యంలో పెదకాకాని పోలీస్ స్టేషన్ పరిధిలోని వెనిగండ్ల గ్రామ శివారులో కోడిపందెల స్థావరం పై ఆదివారం పోలీసులు దాడులు చేశారు.

దాడులు నిర్వహించి 2 కోళ్లు, 38 కోడి కత్తులు, 7 సెల్ఫోన్లు, 17 ద్విచక్రవాహనాలు, రూ. 10,600 నగదు స్వాధీనం చేసుకొని ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించబోమని ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు.



# జడ్పీ పాఠశాల నూతన భవన సముదాయానికి శంకుస్థాపన



**ప్రత్తిపాడు మేజర్ న్యూస్ :** పెదనందిపాడు లోని ఏపీ పాలెం లో గల మాకినేని రామయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ నూతన భవన సముదాయానికి స్థానిక ఎమ్మెల్యే బి. రామాంజనేయులు తో కలిసి గ్రామీణ అభివృద్ధి సమాచార శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ శంకుస్థాపన ఆదివారం చేశారు. పెమ్మసాని చంద్రశేఖర్ తీసుకున్న చొరవతో అమెరికాలో నివసిస్తున్న డాక్టర్ యోగేంద్ర ద్వారా సి ఎస్ ఆర్ నిధులను అందజేయడం ద్వారా ఈ నూతన భవన నిర్మాణం చేపడుతున్నామని ఎమ్మెల్యే వీరాంజనేయులు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూలి పేదవాడిని ప్రపంచానికి పరిచయం చేసేది చదువు అజ్ఞానాన్ని అక్షరంతో చెరిపేయగల యుక్తి గురువు ఆ శక్తిని ఈ యుక్తిని ఒక దేవాలయం లాంటి బడిగా మార్చి విద్యార్థులకు అందిస్తున్న డా. యోగి కి మా నమస్కారాలు ఎంతోమంది విద్యార్థులను యోగ్యులుగా తీర్చిదిద్దిన ఘనత మాకినేని రామయ్య హై స్కూల్ కు చెందుతుంది. ఇక్కడ చదువుకున్న వారిలో దాదాపు 500 మందికి పైగా విద్యార్థులు ఎన్నారైలుగా ఎదిగారు. ఈ ఊరిలో పుట్టి ఇదే స్కూల్లో చదువుకున్న యోగి తన తండ్రికి ఇచ్చిన మాటకు కట్టుబడి ఊరికి, ఆయన చదువుకున్న స్కూలుకు సహాయపడుతున్నారు. 2016లో దాదాపు సాగర్ కెనాల్ నుంచి ఏబీ పాలెం కు రూ. 50 లక్షల ఖర్చుపెట్టి పైప్లైన్లు వేయించారు. పరిచయం లేని









ఎంతోమంది విద్యార్థులకు కూడా స్కాలర్ షిప్ లు అందించారు. నేను అమెరికాకు వెళ్లినప్పుడు నాకు పరిచయమైన మొట్టమొదటి వ్యక్తి యోగి అన్నారు.

ఆయన ఎంతమందికి, ఎన్ని రకాలుగా సహాయం చేశారో నాకు కళ్ళతో నేను చూశాను. అలాంటి యోగి ని ఏబీ పాలెం కు సహకారం అందిస్తే ఎలాంటి అవినీతి లేకుండా పారదర్శకంగా అవసరమైతే మా డబ్బులు కూడా కలిపి ప్రత్యేకంగా ఇంజనీరులను పెట్టి వారి పేరు నిలబెట్టేలా ఊరికి మేలు చేస్తామని తెలిపాము. వెంటనే స్పందించిన యోగి ఈ స్కూలు నూతన భవన నిర్మాణానికి 2 లక్షల డాలర్లను మాకు అందజేశారు. అందరూ ప్రైవేట్ స్కూళ్ల వైపు చూస్తున్న తరుణంలో ప్రభుత్వ పాఠశాలలో మూసివేయాల్సిన పరిస్థితి వస్తుంది. ఈ నేపథ్యంలో బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకోడానికి వీలుగా ఇలాంటి స్కూల్ నూతన నిర్మాణానికి సహకరిస్తున్న యోగి లాంటి వ్యక్తులను ప్రతి ఒక్కరు గుర్తించాలి. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం రాష్ట్రంలో రూ. 60 వేల కోట్ల బడ్జెట్ తో సంక్షేమ ఫలాలు అందిస్తుంది అని తెలిపారు. రూ. పదివేల కోట్లతో తల్లికి వందనం ద్వారా విద్యార్థుల చదువుకు సహకరిస్తుంది. మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థుల ఆకలి తీరుస్తుంది. స్కూల్ విద్యార్థులకు యూనిఫార్మ్, బెల్టులు అందజేస్తుంది. యూనివర్సిటీలకు అవసరమైన వైస్ ఛాన్సలర్ లు గా విద్యావంతులను, మేధావులను ఏరి కోరి కూటమి ప్రభుత్వం ఎంపిక చేసింది. లోకేష్ చొరవ ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక టీచర్ ఉండే విధంగా లోకేష్ చర్యలు తీసుకున్నారు. డీఎస్సీ ద్వారా ఇప్పటికే 16 వేల మందికి పైగా అభ్యర్థులకు టీచర్ ఉద్యోగాలను అందజేశారు. మరో డిఎస్సికి సిద్ధంగా ఉండాలని ఇప్పటికే లోకేష్ ప్రకటించారు. అనంతరం రామాంజనేయులు మాట్లాడుతూ, స్థలదాత మాకినేని వీరయ్య ఆయన తర్వాత మాకినేని రామయ్య 1955లో ఈ హైస్కూల్ భవనం నిర్మింప చేశారు. మాకినేని పెదరత్తయ్య, రావి వెంకటరమణ తో పాటు మరెందరు ప్రముఖులు ఈ స్కూల్లో చదువుకున్నవారే అన్నారు. తన తండ్రి మాట మేరకు ఒకవైపు ఊరికి ఉపయోగపడుతూనే మరోవైపు సామాజిక బాధ్యతగా ఈ స్కూలుకు రెండు లక్షల డాలర్లను అందించిన దాత మాకినేని యోగి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. పెమ్మసాని చంద్రశేఖర్ మన ప్రాంత ఎంపీ కావడం మన అదృష్టం అని, ఆయన తీసుకున్న చొరవ కారణంగానే ఈ హైస్కూల్ నూతన భవనం నిర్మితం కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మాకినేని పెద్ద రత్తయ్య , టిడిపి నాయకులు రావి వెంకటరమణ , ఉగ్గిరాల సీతారామయ్య , నిమ్మల శేషయ్య , ప్రత్తిపాడు నియోజకవర్గం అబ్జర్వర్ వందనా దేవి , కొర్రపాటి నాగేశ్వర్ రావు , ఎన్ ఆర్ ఐ లాస్ ఏంజెల్స్ టీడీపీ అధ్యక్షులు ఆళ్ల వెంకట్, జంపని హనుమంతురావు, కోడూరి నాగేశ్వరరావు, దివ్వి నాగరాజు, రామినేని శ్రీనివాసరావు, మాకినేని శ్రీకాంత్, గ్రామ నాయకులు, గ్రామస్థులు, హై స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తురుక పాలెంలో మరణించిన కుటుంబ సభ్యులకు ఐదు లక్షలు ప్రకటించిన సీఎం చంద్రబాబు

## – చెక్కులను అందజేసిన కేంద్ర మంత్రి పెమసాని, ఎమ్మెల్యే రామాంజనేయులు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** తురకపాలెం లో జరిగిన ఆకస్మిక మరణాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పందించారు. మరణించిన ఒక్కో వ్యక్తి కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని స్థానిక ఎమ్మెల్యే బి. రామాంజనేయులు, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా తో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆదివారం అందజేశారు.

బాధిత కుటుంబాల తరఫున జరిగిన నష్టాన్ని పెమ్మసాని చంద్రశేఖర్ చొరవ తీసుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లగా, స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో మరణించిన వ్యక్తి కుటుంబానికి రూ. 5 లక్షలు అందజేసింది.

**ఈ విషయంపై తమసాని మాట్లాడుతూ :**

1. తురకపాలెంలో దురదృష్టవశాత్తు కొన్ని మరణాలు సంభవించాయి.
2. మెలియోయిడోసిస్ వ్యాధి అనేది తెలియకుండా వ్యాపించింది. దానివల్లే ఈ మరణాలు సంభవించాయి.
3. ప్రత్యేకమైన నిపుణులను ఈ ప్రాంతంలో బ్లడ్ శాంపిల్స్ కలెక్ట్ చేసి, పరీక్షించడానికి తీసుకురావడం జరిగింది.
4. వైద్యాధికారుల పర్యవేక్షణలో 61వేల పరీక్షలు జరిగాయి.
5. గుంటూరు జనరల్ హాస్పిటల్ లో ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయించి, చికిత్సలు అందజేశాం.
6. మీకు ఏమాత్రం జ్వరంగాని, మరి ఏ ఆరోగ్య సమస్య వచ్చినా జి జి హెచ్ లు అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి.
7. ప్రభుత్వం తరఫునుంచి బెడ్స్, వాటర్, మెడిసిన్స్ అని సౌకర్యాలు ఏర్పాటు చేసాం.
8. అడిగిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించి మరణించిన ఒక్కో వ్యక్తి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ. 5 లక్షలు ఆర్థిక సాయం అందజేసింది.
9. మరణించిన కుటుంబాలలో చాలావరకు కుటుంబ పెద్దలు, మధ్య వయస్కులు కూడా ఉన్నారు.
10. ఇంకేదైనా ఉద్యోగ, ఉపాధి సహకారం కావాలన్నా గాని మేము పరిష్కరించేలా చూస్తాము.

**ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ :**

1. తురకపాలెం తరహాలో అనారోగ్యాలు ప్రబలినప్పుడు కంటికి రెప్పలా ప్రజలను కాపాడుకోవాల్సిన అవసరం అందరి పైన ఉంది.
2. ఆరోగ్యంపై అవగాహన లేక కొందరు ప్రైవేటు హాస్పిటల్ కి వెళ్లి, డయాగ్నోసిస్ ఆలస్యం కావడం వలన పరిస్థితి చేయి జారిపోయిన ఘటనలు ఏర్పడ్డాయి.
3. కొద్దిరోజుల క్రితమే మరో మహిళ కూడా ఈ తురకపాలెంలో మరణించడం జరిగింది అయితే, ఆమె వేరే అనారోగ్య కారణాల వల్ల చనిపోయినప్పటికీ మానవతా దృక్పథం కొద్దీ ఆమెకు కూడా సహాయం అందించే చర్యలు తీసుకుంటున్నాము.
4. అనారోగ్య సమస్యలు ఇక్కడ ప్రజలినప్పుడు రాష్ట్రస్థాయి నుంచి నిపుణుల నేతృత్వంలో పర్యవేక్షణ, కొన్ని ఆరోగ్య పరీక్షలు నిర్వహించాము.
5. మా ఈ ప్రయత్నానికి అన్ని రకాలుగా సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అన్నారు.

సమావేశంలో ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు , డిఎంహెచ్ఓ డా. విజయలక్ష్మి , తహసిల్దార్ వెంకటేశ్వరరావు, నియోజకవర్గ అబ్జర్వర్ వందనాదేవి , ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





జనం కోసమే

నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముఖులిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం..

ఎన్.లక్ష్మీనారాయణ
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116

పి.బాలు
బ్యూరో ఇంఛార్జ్
సెల్: 9440747307